

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 సంచిక : 279 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 5 జనవరి 2025 | వెల : 4/-

### రాష్ట్రంపై పోలవరం ప్రాజెక్టు ప్రభావంపై

# నివేదిక రూపొందించాలి




- ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం
- పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలి
- ఇరిగేషన్ అధికారులతో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలి
- ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి

హైదరాబాద్

జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం తెలంగాణ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు - మిగతా3లో



### తెలంగాణ జనాభాలో

# 55 శాతం బీసీలే

**కులగణన సర్వేలో వెల్లడి..!!**

**ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ఇతరులు కలిపి 45 శాతం**

**సర్వే నివేదిక సిద్ధం చేసిన ప్రణాళిక సంఘం**

హైదరాబాద్

రాష్ట్రంలో బీసీల జనాభాపై స్పష్టత వచ్చింది. మొత్తం జనాభాలో 55 శాతం మేర బీసీలు ఉన్నట్టు తెలిసింది. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కులగణన సర్వేలో ఈ విషయం వెల్లడైనట్టు సమాచారం. కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రణాళిక సంఘం సిద్ధం చేసింది.ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నందున.. ఇప్పటికే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో వివరాలు, వినతులు తీసుకున్నది. సమగ్ర కులగణన సర్వేకు సంబంధించిన వివరాలు కూడా కమిషన్ కు అందాయి. కాగా, పోయినేడాది నవంబర్లో ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టింది.రాష్ట్రవ్యాప్తంగా దాదాపు నెలన్నర పాటు 90వేల మందికి పైగా ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు నమోదు చేశారు. ఆ వివరాల డిజిటలైజేషన్ కూడా పూర్తయింది. కులగణన సర్వే రిపోర్టును ప్రణాళిక సంఘం దాదాపు సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా మొత్తం కోటి 17లక్షల 47వేల ఇండ్లకు స్టిక్కరింగ్చేయగా, - మిగతా3లో



## ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి

- ఆ విషయాన్ని అధికారికంగా ప్రకటించండి
- రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయి
- 'నా నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదు
- పంజాబ్ ప్రజల మద్దతు మాకే ఉంది.
- ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



## మణిపూర్‌లో తాజా అల్లర్లు

- బాధ్యత నుంచి మోదీ తప్పించుకోలేరన్న ఖర్గే
- బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది
- నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరు
- రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకుపోతోంది



### గర్ల్స్ కాలేజీలో

# కెమెరా కలకలం

**మహబూబ్‌నగర్ పాలిటెక్నిక్ కాలేజీలో దారుణం..**

**అమ్మాయిల వాష్‌రూంలో వీడియో రికార్డింగ్..**

### చైనాలో హెచ్‌ఎంపీవీ


# వైరస్ వ్యాప్తి

**అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ**

**ఇప్పటి వరకు హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదు**


**కొవిడ్ మహమ్మారి తర్వాత చైనాలో హ్యూమన్ మెటాన్యూమో వైరస్ కేసులు భారీగా రికార్డవుతున్నాయి.**

**జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారంతా సమూహాలకు దూరంగా ఉండాలని సూచన**



హైదరాబాద్

చైనాలో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ విస్తరిస్తున్నది. దాంతో పెద్ద ఎత్తున ఆసుపత్రుల్లో జనం చేరుతున్నారు. రోగులతో ఆసుపత్రులు కిక్కిరిసిపోతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ వైద్యారోగ్యశాఖ సైతం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్న వారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. ఇప్పటి వరకు - మిగతా3లో



## లోయలో పడిన ఆర్మీ వాహనం

- నలుగురు జవాన్లు మృతి
- మరో ముగ్గురు తీవ్రంగా గాయలు
- ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది.
- ప్రమాద ఘటనపై అధికారులు విచారణ

### ప్రాంతీయ రింగ్ రోడ్డుపై

# ప్రభుత్వం ఫోకస్



- ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం
- పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలి
- ఇరిగేషన్ అధికారులతో సీఎం రేవంత్ భేటీ
- రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలి
- ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి

హైదరాబాద్

జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం తెలంగాణ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి - మిగతా3లో

# మణిపూర్‌లో తాజా అల్లర్లు

**న్యూఢిల్లీ:** మణిపూర్ నిరంతరం హింసాత్మక ఘటనలతో రగులుతుండటం వెనుక బీజేపీకి స్వప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. "సరిహద్దు రాష్ట్రం నిరంతరం రగులుతూ ఉండేలా చేయడంలో బీజేపీకి ఏవో స్వప్రయోజనాలు ఉన్నాయి. బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది" అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఖర్గే ఆరోపించారు. మణిపూర్‌లో తాజా హింసాత్మక ఘటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన షేర్ చేశారు.

"నరేంద్ర మోదీ జీ.. మీరు చివరిసారిగా ఓట్లు అడిగేందుకు 2022 జనవరిలో మణిపూర్ వెళ్లారు. 2023 మేలో హింసాత్మక ఘటనలు మొదలయ్యాయి. 600 రోజుల గడిచిపోయాయి. రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకుపోతోందని శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా మీడియా కథనాల్లో వెల్లడవుతోంది. మీ అసమర్ధ ముఖ్యమంత్రి రాష్ట్రంలో హింసాకాండకు క్షమించమని అడుగుతుంటారు. మీరు రాష్ట్రానికి రాకపోవడాన్ని మాత్రం ఆయన దాటవేస్తుంటారు" అని ఖర్గే అన్నారు. మణిపూర్ విషయంలో బీజేపీ




స్వప్రయోజనాలు చూసుకుంటోందని పదేపదే తాము బాధ్యతాయుతంగా చెబుతూ ఉన్నామని ఖర్గే తెలిపారు. మణిపూర్ హింసాకాండలో 250 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారని, 20 నెలలుగా వారు తాత్కాలిక శిబిరాల్లోనే జీవనం సాగిస్తున్నారని అన్నారు. మణిపూర్‌లో శాంతి, యథాపూర్వ పరిస్థితి నెలకొనేలా చూడటం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసినట్టు తెలిపారు.

"మణిపూర్‌లో ఇండియా కూటమి సైతం డిసెంబర్ 6న మీకు (ప్రధానికి) మూడు విజ్ఞప్తులు చేసింది. 2024 ముగిసేలోపు మణిపూర్‌ను సందర్శించాలని కోరాం. కానీ మీరు ఆపని చేయలేదు. అఖిల పక్ష నేతలతో ఢిల్లీలోని మీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయమని రిక్వెస్ట్ చేశాం. అది కూడా చేయలేదు. మణిపూర్ అంశాన్ని నేరుగా మీరే చూసుకోవాలని కోరాం. ఆ పని కూడా చేసినట్టు కనిపించడం లేదు. మా విజ్ఞప్తుల్లో ఒక్కటైనా పట్టించుకోకుంటే మీరు రాజధర్మాన్ని పాటించనట్టే అవుతుంది. రాజ్యాంగ తప్పిదం నుంచి మీరు తప్పించుకోలేరు" అని ఖర్గే ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

**మణిపూర్‌లో తాజా హింస**

మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లా కాంగ్పోక్పిలో శుక్రవారంనాడు కొందరు ఎస్పీ కార్యాలయంలో మూకమ్మడి దాడికి దిగారు. సైబల్ గ్రామం నుంచి కేంద్ర బలగాలను ఉపసంహరిచడంలో ఎస్పీ కార్యాలయం విఫలమైందని ఆరోపిస్తూ జరిపిన ఈ దాడిలో ఎస్పీ గాయపడ్డారు. భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువైపులా పలువురు గాయపడ్డారు. సైబల్ గ్రామంలోని మహిళలపై డిసెంబర్ 31న భద్రతా బలగాలు లాఠీచార్జి చేశారని కుకీ సంస్థలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొందరు ఎస్పీ కార్యాలయంపై శుక్రవారం రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

## ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయి




బీజేపీ కాంగ్రెస్ పార్టీలపై ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆ రెండు పార్టీలూ కుమ్మక్కయ్యాయని వ్యాఖ్యానించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందంటూ ఆ రాష్ట్రానికి చెందిన కొందరు మహిళలు శనివారం కేజ్రీవాల్ నివాసం వద్ద ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ప్లకార్డులను ప్రదర్శిస్తూ కేజ్రీ, పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలపై స్పందించిన కేజ్రీవాల్.. కాంగ్రెస్, బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రెండు పార్టీలూ కావాలనే కూటమిగా ఏర్పడి తమపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. 'నా నివాసం వద్ద ఆందోళన చేసిన మహిళలు పంజాబ్ రాష్ట్రానికి చెందిన వారు కాదు. ఆ రెండు పార్టీలకూ (బీజేపీ, కాంగ్రెస్) చెందిన వారే. పంజాబ్ ప్రజల మద్దతు మాకే ఉంది. మాపై వారికి పూర్తి విశ్వాసం ఉంది. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్‌పై కలిసి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్-బీజేపీ అధికారికంగా ప్రకటించాలి' అని కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా కాంగ్రెస్ పార్టీని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు.

# చైనా నుంచి మరో వైరస్

**బీజింగ్ :** కొవిడ్-19 (కరోనా) ఎంత పెద్ద విపత్తు తెచ్చిందో ప్రపంచం మరచిపోలేదు. 2019లో చైనా కేంద్రంగా ప్రారంభమైన కరోనా వ్యాప్తి, తీవ్రతను పెంచుకుంటూ పోయింది. ఎంతలా అంటే ప్రపంచంలోని మారుమూల, ఎడారి, సముద్రం ఇలా తేడా లేకుండా అంతటికీ వ్యాపించుకుంట వెళ్లింది. ఇది అంటు వ్యాధి, గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో లాక్ డౌన్ తప్పలేదు. దీంతో ప్రపంచం ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి మరో లాక్ డౌన్ ఇప్పుడు రాబోతోందా? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. చైనా కేంద్రంగా మరో వైరస్ విజృంభిస్తోంది. ఇది కూడా శ్వాసకోస వ్యాధులు తెచ్చిపెడుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ వైరస్ పేరు హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపివి) శ్వాసకోశ వైరస్ అనేక ఆసియా దేశాలను పీడిస్తున్న ప్రాంతంలోని ఇతర ప్రాంతాల్లో వ్యాప్తి చెందడం గురించి ఆందోళన చెందుతున్నారు. చైనా ఆరోగ్య అధికారులు చెప్తున్న దాని ప్రకారం.. 'దేశంలోని ఉత్తర ప్రాంతాల్లో ఈ వైరస్ విస్తరిస్తోంది. వ్యాధి నియంత్రణ, నివారణ కోసం చైనీస్ సెంటర్ ఉత్తర చైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అన్ని వయసుల వారికి సోకే హెచ్ఎంపివి, పిల్లలలో సర్వసాధారణం, ఇది మరింత ప్రజారోగ్య సమస్యలను పెంచుతుంది. సోషల్ మీడియా నివేదికలు క్లిష్ట పరిస్థితిని వివరించినప్పటికీ, చైనా అధికారులు లేదంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దశలో అత్యవసర పరిస్థితిని ప్రకటించలేదు. 20 ఏళ్ల క్రితం కనుగొనబడిన ఈ వైరస్‌కు ఇంకా వ్యాక్సిన్ కనిపెట్టలేదు. ముఖ్యంగా వైరస్ దాదాపు రెండు దశాబ్దాలుగా తెలిసినప్పటికీ హెచ్ఎంపివికి ఎటువంటి వ్యాక్సిన్ కనిపెట్టలేదు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని, ప్రజారోగ్య మార్గదర్శకాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించడం, వ్యక్తిగత దూరం పాటించడం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

చైనాలో ఈ ఫ్లూ వ్యాప్తిని ఆసియా అంతటా ఆరోగ్య నిపుణులు నిశితంగా గమనిస్తున్నారు. చైనా ఈ వైరస్ వ్యాప్తి నివారణకు



కఠినమైన చర్యలను అమలు చేస్తుంది. హాంకాంగ్‌లో తక్కువ కేసులు నమోదయ్యాయి. జపాన్ ఆరోగ్య అధికారులు ఈ సమస్యపై వేగంగా స్పందించారు. జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం.. దేశ వ్యాప్తంగా 5 వేల ఆసుపత్రులు, క్లినిక్‌లలో డిసెంబర్ 15 వరకు వారంలో 94,259 ఫ్లూ రోగులు చికిత్స కోసం చేరారు. ప్రస్తుత సీజన్‌లో జపాన్‌లో కేసుల సంఖ్య 718,000కి చేరుకుంది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (చైనా అఆఅ) ప్రకారం.. న్యూమోవిరిడే, మెటాప్‌న్యూమో వైరస్ జాతికి చెందిన హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ (హెచ్ఎంపివి), ఒక ఎన్వలప్డ్ సింగిల్ స్ట్రాండెడ్ నెగటివ్-సెన్స్ ఖీఔం వైరస్. 2001లో తెలియని వ్యాధికారక కారకాల వల్ల శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు ఉన్న పిల్లల నాసోఫారింజియల్ ఆస్పిరేట్ శాంపిల్స్‌లో డచ్ వారు దీన్ని మొదటిసారిగా గుర్తించారు. సెరోలాజికల్ అధ్యయనాల ప్రకారం ఇది 60 సంవత్సరాలు ఉనికిలో ఉందని తేలింది,

పిల్లలు, రోగనిరోధక శక్తి లేని జనాభా, వృద్ధులు ఈ వ్యాధికి గురవుతారు. హెచ్ఎంపివితరచుగా సాధారణ జలుబు లక్షణాలను కలిగిస్తుంది, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాసలో గురక వంటివి లక్షణాలు. అయితే, కొన్నిసార్లు ఇది తీవ్రమైన సందర్భాల్లో బ్రోన్కైటిస్, న్యుమోనియాకు దారి తీస్తుంది. ఏవైనా వ్యాధులతో బాధపడే వారిలో హెచ్ఎంపివి సంక్రమణ మరణానికి దారితీయవచ్చు. 2021లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్‌లో ప్రచురించిన కథనం నుంచి వచ్చిన డేటా ఆధారంగా, ఐదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలలో తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్-సంబంధిత మరణాలల్లో ఒక శాతం హెచ్ఎంపివికి కారణమని చెప్పవచ్చు. ప్రస్తుతం, హెచ్ఎంపివిని అరికట్టేందుకు ఎలాంటి మందులు గానీ, టీకాలు గానీ లేవు. ఇక చికిత్స అంటే లక్షణాలను తగ్గించడంపై దృష్టి సారిస్తుం

## ఐఐటీ బాంబే కంప్యూటర్ ల్యాబ్‌కు నిప్పు..
## కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్ ధ్వంసం




**ముంబై:** మహారాష్ట్రలోని ప్రతిష్టాత్మక ఐఐటీ బాంబేలోని కంప్యూటర్ ల్యాబ్‌కు గుర్తుతెలియని వ్యక్తి నిప్పుపెట్టాడు. ఈ నేపథ్యంలో అందులోని కంప్యూటర్లు, ఏసీలు, ప్రాజెక్టర్, కుర్చీలు కాలిపోయాయి. ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. న్యూ ఇయర్ ఈవ్ అయిన డిసెంబర్ 31న ఈ సంఘటన జరిగింది. ఆ రోజు రాత్రి 7 గంటల సమయంలో పొవాయ్‌లోని ఐఐటీ బాంబేలో కంప్యూటర్ ల్యాబ్‌లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడు. కిరోసిన్ పోసి ల్యాబ్‌కు నిప్పంటించి పారిపోయాడు. కాగా, పొగలు, మంటలు గమనించిన సెక్యూరిటీ గార్డు వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేశాడు. దీంతో ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలు ఆర్పివేశారు. ఈ సమాచారం తెలుసుకున్న ప్రొఫెసర్ త్యాగరాజన్, కంప్యూటర్ ల్యాబ్ హెడ్ ఏహెచ్ ప్రదీప్ కూడా అక్కడకు చేరుకున్నారు. ల్యాబ్‌లోకి వెళ్లి పరిశీలించారు. మరోవైపు గుర్తు తెలియని వ్యక్తి ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ సంఘటనలో ఆరు కంప్యూటర్లు, రెండు ఏసీలు, ఒక ప్రొజెక్టర్, స్క్రీన్, నాలుగు కుర్చీలు కాలి ధ్వంసమైనట్లు గమనించారు. సుమారు రూ.1.50 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు.

## లోయలో పడిన ఆర్మీ వాహనం



జమ్ము కశ్మీర్‌లో ప్రమాదం చోటు చేసుకుంది. ఆర్మీ వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఐదుగురు గాయపడ్డట్లు అధికారులు తెలిపారు. బందిపూర్ జిల్లాలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లాలోని సదర్ కూట్ పాయెన్ సమీపంలోని ఓ వంపు వద్ద డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది. అప్రత్తమైన భద్రతా బలగాలు, పోలీసు సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడ్డ జవాన్లను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కశ్మీర్ లోయలో ఇలా ఆర్మీ వాహనాలు ప్రమాదానికి గురి కావడం ఇదేమీ తొలిసారి కాదు. గతేడాది డిసెంబర్ 24వ తేదీన పూంచ్ జిల్లాలో ఆర్మీ వాహనం అదుపుతప్పి 350 అడుగుల లోయలోకి పడిపోయింది. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు మరణించగా.. మరో ఐదుగురు గాయపడ్డారు. ఈ ఘటనలో ఎలాంటి ఉగ్రకోణం లేదని ఆర్మీ స్పష్టం చేసింది. అంతకుముందు నవంబర్ 4న రాజౌరి జిల్లాలో వాహనం స్కిడ్ అయి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఆర్మీ సిబ్బంది ఒకరు ప్రాణాలు కోల్పోయారు

# తమిళనాడులో ఘోర ప్రమాదం

**బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు..**
**ఆరుగురు సజీవదహనం**
**మంటల్లో చిక్కుకుని ఆరుగురు దుర్మరణం**
**శనివారం తెల్లవారుజామున ప్రమాదం**
**సాతూర్ కర్మాగారంలో భారీగా ఎగిసిపడిన మంటలు**

తమిళనాడు విరుదునగర్ జిల్లా చతుర్ సమీపంలోని పొమ్మియాపురంలో సాయినాథ్ బాణసంచా ఫ్యాక్టరీలో ఈరోజు (జనవరి 4న) భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈరోజు ఉదయం బాణాసంచా తయారీకి రసాయనాలు కలుపుతుండగా 9.40 గంటల సమయంలో రాపిడి కారణంగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ పేలుడు కారణంగా నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. ఆ గదుల్లో ఉన్న ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే కాలిపోయారు. పేలుడు సమాచారం అందుకున్న శివకాశి, చతుర్ అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పే పనిలో నిమగ్నమయ్యాయి.

**నలుగురిపై కేసు నమోదు**

వాచక్కరపట్టి పోలీస్ స్టేషన్ పరిధిలోని పొమ్మియాపురం గ్రామంలో సాయినాథ్ ఫైర్ వర్క్స్ పేరుతో బాలాజీ అనే వ్యక్తి పటాకుల ఫ్యాక్టరీని నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా.. నిర్లక్ష్యంగా వ్యవహరించడం, సరైన భద్రత లేకుండా కార్మికులను పనిలో పెట్టుకోవడం వంటి 5 సెక్షన్ల కింద ఫ్యాక్టరీ యజమానులు బాలాజీ, శశిపాలన్, మేనేజర్ దాస్, ఫోర్‌మెన్ ప్రకాష్ సహా నలుగురిపై వచ్చుకర పట్టి పోలీసులు కేసు నమోదు చేశారు. పటాకుల తయారీకి సంబంధించిన ముడిసరుకులను ఉంచిన గదిలోనే పేలుడు సంభవించినట్లు విచారణలో తేలింది. ఆ సమయంలో పలువురు పటాకుల



తయారీలో నిమగ్నమై ఉండగా.. ఆ గదుల్లో పనిచేస్తున్న 6 మంది కూలీలు మృతి చెందారు. మరికొంతమంది గాయపడినట్లు సమాచారం.

**లక్షలాది మంది..**

విరుదునగర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో పటాకుల ఫ్యాక్టరీలు పనిచేస్తున్నాయి. దీని వల్ల లక్షలాది మంది లబ్ధి పొందుతున్నారు. పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండానే పటాకులు కూడా తయారు చేస్తున్నారు. దీంతో ఎప్పటికప్పుడు పేలుళ్లు జరుగుతూనే ఉన్నాయి. దీంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. ఇదే పరిస్థితుల్లో చతుర్ సమీపంలోని అప్పయ్య నాయకన్‌పట్టి ప్రాంతంలో నిర్వహిస్తున్న సాయినాథ్ బాణసంచా ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో నాలుగు గదులు నేలమట్టమయ్యాయి. అగ్ని ప్రమాదంలో ఆరుగురు చనిపోయారు. అయితే శిథిలాలలో ఎవరైనా చిక్కుకున్నారా లేదా అనేది తెలియాల్సి ఉంది. రెస్క్యూ టీమ్ ఇంకా సహాయక చర్యలు కొనసాగిస్తోంది.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..
## బాలుడితో కలిసి పారిపోయిన పదేళ్ల బాలిక

**అహ్మదాబాద్:** పదేళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్‌లో బాలుడు పరిచయమయ్యాడు. వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరూ కలిసి తమ ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కుటుంబం ఫిర్యాదుతో పోలీసులు వెతికి వారిని పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. గుజరాత్‌లోని ఆరావళి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ధన్సురా గ్రామానికి చెందిన పదేళ్ల బాలిక ఐదో తరగతి చదువుతున్నది. తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్‌ను ఆమె వినియోగించింది. మరో గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలుడితో ఆ బాలికకు పరిచయం ఏర్పడింది. దీంతో వీరిద్దరూ ఆన్‌లైన్‌లో ప్రేమించుకున్నారు. కాగా, డిసెంబర్ 31న ఆ బాలిక, బాలుడు కలిసి తమ స్నేహితుల సహాయంతో ఇళ్ల నుంచి పారిపోయారు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లిదండ్రులు ఆందోళన చెందారు. కిడ్నాప్ అయినట్లు అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు బాలిక మిస్సింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోషల్ మీడియాలో పరిచయమైన బాలుడితో కలిసి వెళ్లినట్లు గ్రహించారు. వారి ఆచూకీని గుర్తించి పట్టుకున్నారు. వారిద్దరినీ జువైనల్ హోమ్‌కు తరలించారు. బాలిక తల్లి మొబైల్ ఫోన్‌లోని ఇన్‌స్టాగ్రామ్ నుంచి ఆ బాలుడితో ఆమెకు పరిచయమైందని పోలీసులు తెలిపారు. అయితే బాలిక తండ్రికి సోషల్ మీడియా గురించి ఏ మాత్రం అవగాహన లేదని వెల్లడించారు.

సూర్య


# మంజాపై ఉక్కుపాదం

**వరంగల్ :** నిషేధిత మాంజా దారం విక్రయిస్తున్న వ్యాపారులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. చైనా మాంజాను విక్రయిస్తుండటం వల్ల పక్షులకే కాకుండా మనుషులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా నిబంధనలకు విరుద్ధంగా మాంజా అమ్ముతున్న వ్యాపారులపై పోలీసులు నిఘా పెట్టారు.వరంగల్ సెంట్రల్ జోన్ కాజీపేట పీఎస్ పరిధిలో శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కాజీపేట విష్ణుపురి కాలనీలో గాలి పటాలు, చైనా మాంజా బిజినెస్ చేస్తున్న శనిగరపు అరవింద్, ఎండీ ఇస్సాక్, మంద శ్రీనాథ్, ఎండీ సాల్మన్ అనే నలుగురు వ్యాపారులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తంగా రూ.2.30 లక్షల విలువైన 115 బండిళ్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మాంజా దారం బండిళ్లను కాజీపేట పోలీసులకు అప్పగించారు.సంక్రాంతి పండుగ సమయంలో సరదాగా ఎగురవేసే గాలి పటాలు.. జనాల ప్రాణాలు తీస్తున్నాయి. సాధారణ దారాలకు బదులు మార్కెట్‌లో చైనా మాంజా లభిస్తుండటంతో చాలామంది దానినే ఉపయోగిస్తున్నారు. నైలాన్, సింథటిక్ దారానికి ప్లాస్టిక్ పొడి పూసి మాంజాను తయారు చేస్తున్నారు. గాలి పటాలను ఎగురవేసే సమయంలో ఇతరుల పతంగుల దారాలను తెంపడం ఈ మాంజా దారంతో ఈజీ అవుతుంది. దీంతో చాలామంది ఈ చైనా మాంజానే వినియోగించేందుకు ఇష్టపడుతున్నారు.కానీ దాని వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. పతంగి తెగిన తరువాత గాలిలో వేలాడుతున్న మాంజా రోడ్లపై వెళ్లే ప్రజలకు చుట్టుకుని గాయాల పాలవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో మాంజా అమ్మకాన్ని రాష్ట్రంలో నిషేధించారు. దిగుమతి చాలా వరకు ఆగిపోగా.. మాంజాకు ఉన్న డిమాండ్‌తో కొంతమంది ఇక్కడే తయారు చేస్తున్నారు. ఫలితంగా మార్కెట్‌లో మాంజా అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.మాంజా దారంతో పక్షులతో పాటు ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్నాయి.



పతంగుల పండుగ స్టార్ట్ కాకముందే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వివిధ ఘటనలు మాంజా ఎంత డేంజర్ అనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కొద్దిరోజుల కిందట జనగామ జిల్లాకు చెందిన పదేళ్ల బాలుడు వీక్షిత్.. తల్లిదండ్రులతో కలిసి బైక్‌పై వెళ్తుండగా గొంతు భాగంలో మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రాణాలు దక్కించుకున్నాడు.ఆ తరువాత బచ్చన్నపేటకు చెందిన సనత్‌కుమార్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బండిపై వెళుతుండగా.. మాంజా తగిలి సనత్ కుమార్ గొంతుకు తీవ్ర గాయమైంది. బైక్ అదుపు తప్పి కింద పడటంతో మిగతా ఇద్దరు స్నేహితులు గాయపడ్డారు. జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో కూడా ఇటీవల మాంజా తగిలి నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిలో పదేళ్ల బాలుడు కూడా ఉన్నాడు.రెండు రోజుల కిందట చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువ కృష్ణారావు.. తన ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వెళుతున్నారు. మాంజా గొంతుకు చుట్టుకుని వాయునాళం 75 శాతం వరకు తెలిగిపోయింది. మరో చేతితో మాంజా దారాన్ని పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ చేతి వేళ్లకు కూడా గాయాలై తీవ్ర రక్త స్రావమైంది. రెండు రోజుల కిందట షాద్‌నగర్‌కు చెందిన రంగనాథ్, తన భార్యతో కలిసి ముచ్చింతల్ వైపు నుంచి వస్తున్నారు. మాంజా కారణంగా రంగనాథ్ గొంతు కొంతమేర కోసుకుపోయింది. దాన్ని తొలగించే క్రమంలో రంగనాథ్ భార్య చేతులకు కూడా గాయాలు అయ్యాయి.రంగారెడ్డి జిల్లాలో గురువారం బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలకు మాంజా దారం చుట్టు కోవడంతో.. వాళ్లిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇలా మాంజాతో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా.. దానిని అరికట్టే విషయంలో అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# చంపేస్తున్న చలి

**హైదరాబాద్ :** తెలంగాణలో రోజురోజుకి చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని వాతావరణశాఖ చెప్పింది. గతేడాది కంటే ఈసారి ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా పడిపోతున్నాయని అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే రెండు రోజుల నుంచి తెలంగాణలో ఉన్నట్లుండి చలి విపరీతంగా పెరుగుతుంది. రాబోయో రోజుల్లో దక్షిణాది జిల్లాల కంటే ఉత్తరాదిలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వివరించారు. తెలంగాణలో శీతాకాలం మొదలు సాధారణ స్థాయి కంటే చలి తీవ్రత చాలా ఎక్కువే ఉందని ఆయన వివరించారు. సాధారణ ఉష్ణోగ్రతలు చూసుకుంటే ఆదిలాబాద్లో 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీల దిగువకు పడిపోయాయి. అలా అన్ని జిల్లాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు నమోదు అవుతున్నట్లు చెప్పారు.రోజుల్లో తెలంగాణలోని ఉత్తరాది జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత భారీగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ మూడు జిల్లాలో ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతి సమయంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తున్నాయని, దాని ప్రభావంతోనే గత రెండు రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగినట్లు వాతావరణ శాఖ అధికారి చెప్పారు.ఈశాన్య గాలులతో పాటు రాష్ట్రంపై తూర్పు గాలుల ప్రభావం కూడా ఉందన్నారు. ఈ గాలుల కారణంగా ఉదయం వేళ దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం బాగా ఉందని చెప్పారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రతో పాటు పొగ మంచు ఎక్కువగా కురవనున్నట్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్లో సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువ నమోదు అవుతున్నాయి. రానున్న మూడు రోజులు కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు.రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోయాయి. అత్యంత కనిష్ఠంగా కుమురంభీం జిల్లా సిర్పూర్, గిన్నెదారిలో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 7.7, కుమురంభీం జిల్లా తిర్యానీలో 7.9, ఆల్గోల్‌లో 7.6 డిగ్రీలు,వికారాబాద్ జిల్లా మోరీన్‌పేటలో 7.3 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6.9 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ఆదిలాబాద్ జిల్లా బేలలో 7.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆర్లీలో 7.2, , ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్‌లో అత్యంత కనిష్ఠంగా హెచ్సీయూ, బీహెచ్ఐఎల్ 8.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరామ్‌పల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.



# ఆరాం ఘర్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు హైదరాబాద్ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే.. ఆరాంఘర్- బహదూర్‌పురా మధ్య ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను తగ్గిస్తుందని అంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం అయితే.. కొన్ని సంవత్సరాలుగా ఉన్న గుంతల రోడ్డు నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. మొదట డిసెంబర్ 3, 2024న ప్రారంభించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించాలని అనుకున్న తర్వాత.. వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు అనేది ఇంకా ప్రకటించలేదు. ఈ ఫ్లైఓవర్ 4.04 కిలోమీటర్లు ఉంది. ఇది హైదరాబాద్‌లోని రెండో పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఆరు లేన్లలో దీన్ని నిర్మించారు. రెండు వైపులా రాకపోకలు సాగించవచ్చు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన తర్వాత.. హైదరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. ముఖ్యంగా ఆరాంఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివ్రాంపల్లి, హసన్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం నగర అభివృద్ధికి ఒక నిదర్శనం అని అధికారులు చెబుతున్నారు. ఇది నగరాన్ని ఆధునికంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగు పడతాయని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా నిర్మించారు



## రాష్ట్రంపై పోలవరం ప్రాజెక్టు ప్రభావంపై నివేదిక రూపోందించాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని అధికారులు వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు తెలియజేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ గర్ల్స్ కాలేజీలో కెమెరా కలకలం సృష్టించింది. అమ్మాయిల టాయిలెట్స్‌లో శనివారం మొబైల్‌తో వీడియోలు రికార్డు చేస్తున్నట్లు గుర్తించిన విద్యార్థినులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ విషయంపై కాలేజీ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు నిరసనకు దిగాయి. కాలేజీ ఎదుట విద్యార్థినులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి వచ్చి దర్యాప్తు చేపట్టారు. విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అదే కాలేజీలోని థర్డ్ ఇయర్ స్టూడెంట్ సిద్ధార్థ్‌గా గుర్తించారు. బ్యాక్‌లాగ్ పరీక్ష రాసేందుకు వచ్చిన సమయంలో వాష్‌రూంలో మొబైల్ కెమెరా పెట్టినట్లుగా నిందితుడు ఒప్పుకున్నాడని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుడి నుంచి వీడియో స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. విద్యార్థినుల స్టేట్‌మెంట్స్ రికార్డు చేశామని అన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. కాగా, నిందితుడిని కఠిన శిక్ష పడేలా చూస్తామని డీఎస్పీ ఇచ్చిన హామీతో విద్యార్థినులు ఆందోళన విరమించారు.

## రాష్ట్రంపై పోలవరం ప్రాజెక్టు ప్రభావంపై నివేదిక రూపోందించాలి

-మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని అధికారులు వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు తెలియజేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధులకు నోటీసులు జారీ..

### సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్




**హైదరాబాద్:** ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

## తెలంగాణ జనాభాలో 55 శాతం బీసీలే..

-మొదటిపేజీ తరువాయి

ఇందులో 98 శాతం మేర వివరాలు సేకరించారు. ఇందులో 55 శాతం మేర బీసీలు ఉన్నట్టు తెలిసింది. మిగతా 45 శాతం ఎస్సీ, ఎస్టీ, ఓసీ, ఇతరులు ఉన్నట్టు సమాచారం. ఇక కులగణన సర్వేకు సంబంధించి అన్ని వివరాలతో కూడిన పూర్తిస్థాయి రిపోర్టును త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయనుంది.

## చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి..

-మొదటిపేజీ తరువాయి

హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని.. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్న వారంతా సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. కొవిడ్ మహమ్మారి తర్వాత చైనాలో హ్యూమన్ మెటాన్యూమో వైరస్ కేసులు భారీగా రికార్డువుతన్నాయి. బాధితులతో దవాఖానలు కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా చైనాలోని 14 ఉత్తర ప్రావిన్సుల్లో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉండగా.. కొవిడ్-19 తర్వాత హెచ్ఎంపీవీ రూపంలో మరో ఆరోగ్య సంక్షోభం మొదలవబోతున్నదా భయాందోళనలు నెలకొన్నాయి. హ్యూమన్ మెటాన్యూమో వైరస్‌ను తొలిసారిగా 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా ఈ వైరస్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ సోకితే సాధారణంగా దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తదితర లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా సమస్యలకు దారి తీస్తాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో లక్షణాలు కనిపిస్తాయి. అయితే, హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్‌పై ఆందోళన అవసరం లేదని కేంద్ర ఆరోగ్య సంస్థ డైరెక్టర్ అతుల్ గోయెల్ పేర్కొన్నారు. వైరస్ దేశంలోకి ప్రవేశించలేదని.. అయితే, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. చైనాలో వ్యాపిస్తున్న ఈ వైరస్ పట్ల ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాధారణ జలుబుకు కారణమయ్యే శ్వాసకోశ వైరస్ మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉందని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధిపతి అయిన డాక్టర్ అతుల్ గోయెల్ పేర్కొన్నారు. ఈ వైరస్ వల్ల పిల్లలు, వృద్ధుల్లో ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు. అయితే సాధారణంగా చలికాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి పెరుగుతుందన్నారు. దగ్గు లేదా జలుబు తదితర లక్షణాలు ఉంటే, ఇన్‌ఫెక్షన్ వ్యాప్తి చెందకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రస్తుతం ఆందోళన పడాల్సిన అవసరం లేదని.. ఆసుపత్రులతోపాటు అత్యవసర వైద్య సామగ్రిని సన్నద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.


## సంపాదకీయం

# డాలర్ డ్రీమ్స్‌కు కష్టాలు

అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ ఎగైన్ గ్రేట్ అమెరికా 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది.ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది.ఇది మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె థిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు.ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్ అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయు లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారుల్ని కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు.వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు.విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు.ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ స్రవంతిని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.

# ఎక్స్ కిరణాల ఆవిష్కర్త రాంట్జెన్


రోగ నిర్ధారణకు కొత్త ఒరవడిని సృష్టించి, ప్రపంచంలో వైద్య రంగం లో రోగ నిర్ధారణకు (రేడియోగ్రఫీ), రోగ నిర్మూలనకు (రేడియో థెరఫీ) కొరకు ఉపయోగించే ఎక్స్ కిరణా లను విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ ఆవి ష్కరించిన నూతన విషయం గురించి ఆస్ట్రేలియా దినపత్రికలో ప్రచురితమయిన దినం 1896 జనవరి 5వ తేదీ. అలా రాంట్జెన్ యొక్క ఆవిష్కరణ వార్తలు జనవరి 1896 ప్రారంభం నుండి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించాయి.19 వ శతాబ్దం సంచలనాత్మక శాస్త్రీయ ఆవిష్కరణలకు స్వర్ణ యుగం. అలాంటి యుగంలో భౌతిక శాస్త్ర ప్రొఫెసర్ విల్హెల్మ్ కాన్రాడ్ రాంట్జెన్ ఒక వింతను కను గొన్నాడు, దానిని చాలా మంది నమ్మలేదు. శాస్త్రవేత్తలు సైతం నివేదికలను ప్రాక్టికల్ జోకర్ ఉపాయం అని కొట్టి పారేశారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ కనుగొన్న ఎక్స్ కిరణాలు వైద్యరంగం లోనే కాక భద్రతా రంగంలో నేడు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. విల్హేల్మ్ కన్రాడ్ రాంట్జెన్ (మార్చి 27,1845 – 1923 ఫిబ్రవరి 10) జర్మన్ దేశ భౌతిక శాస్త్ర శాస్త్రవేత్త. 1895 నవంబరు 8 న విద్యుద యస్కాంత తరంగాలలో వివిధ తరంగ దైర్ఘ్యలుల అవధులలో గల ఎక్స్- కిరణాలను కనుగొన్నాడు. ఈ పరిశోధన వల్ల 1991 లో భౌతిక శాస్త్రంలో మొదటి సారి నోబెల్ బహుమతి పొందాడు. ఆయన చేసిన కృషికి గాను ఆవర్తన పట్టికలో 111 పరమాణు సంఖ్య గల మూలకానికి రాంట్ జీనియమ్ అనిపేరు పెట్టి గౌరవించారు. రాంట్జన్ 1845 మార్చి 27 న జర్మనీలోని లెన్నెస్‌లో జన్మించాడు. ఈయన తండ్రి ఒక రైతు. తల్లి ఒక డచ్ మహిళ. హాలెండ్ లో విద్యా భ్యాసం జరిగింది. 1865 లో యుట్రెచ్ యూనివర్సిటీ లో చేరు టకు ప్రయ త్నాలు ప్రారంభించాడు. కాని జూరిచ్ లో గల ఫెడెరల్ పాలి టెక్నిక్ సంస్థ లో చేరి పరీక్షలను ఉత్తీర్ణుడ య్యాడు. అక్కడ మెకాని కల్ ఇంజనీరుగా చేరాడు. 1869 లో తత్వ శాస్త్రములో జూరిచ్ విశ్వ విద్యాలయం నుండి పి.హెచ్.డి పట్టాను పొందాడు. ఆ విశ్వ విద్యా లయంలో ప్రముఖ ప్రొపెసర్ అయిన ఆగస్టు కుండ్త్ కు ప్రియమైన శిష్యుడయ్యాడు. 1874 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో అద్యాపకునిగా నియమించ బడ్డాడు. 1875 లో హెూహెనీం విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా, తర్వాత 1876 లో స్టాన్ ఫర్డు విశ్వ విద్యాలయంలో మరల అద్యాపకునిగా, 1888 లో గీసన్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర ఆచార్యునిగా, తర్వాత వుర్జ్ బర్గ్ విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వర్తిం చాడు. 1900 లో ప్రభుత్వ అభ్యర్థనపై మంచ్ యూనివ ర్సిటీలో చేరాడు. ఆయన కుటుంబం యు.ఎస్.ఎకు వలస వెళ్ళాలని నిర్ణయించు కున్నారు. న్యూయార్క్ లో కొలంబియా యూనివర్సిటీ వారు అవకాశం యిచ్చిన ప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధం కారణంగా తన శేష జీవితాన్ని మునిచ్



నందే గడిపాడు. 1895 వరకు ఉత్సర్గనాళ ప్రయోగాలలో హెర్జ్, జాన్ హిటార్ఫ్, విలియం క్రూక్స్, టెస్లా,లీనార్డో లతో పని చేశాడు. ఎక్స్ కిరణాలను రాయింట్ జన్ కిరణాలని అంటారు. కాని రాంట్జెన్ స్వయంగా వాటిని ఎక్స్ కిరణాలని పిలిచాడు. ఈ కిరణాలను కనుగొని లోకానికి పరోపకారం చేసినందుకు కృతజ్ఞతగా ఆయనకు 1901 లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభ్యమయింది. ఈ ఎక్స్ రే వెనుక ఎంతో ఆసక్తి కరమైన కథ ఉంది. రాయింట్ జన్ కేథోడ్ రే ట్యూబ్ (శూన్య గాజు నాళం) తో పరిశోధ నలు చేసేవాడు. గది అంతా చీకటిగా ఉన్నప్పుడు యీ ట్యూబ్ గుండా కాంతి కిరణాలను పంపడం జరిగింది. పైగా ట్యూబ్ చుట్టూ నల్లని కాగితాన్ని కాంతి కిరణాలు ఏ కొంచెం కూడా వెలువడ కుండా కప్పి ఉంచాడు. ఇలా చేసినప్పటికి కాథోడ్ ట్యూబ్ కు సమీపంలో ఉన్న బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం వింత మెరుపులతో ప్రకాశించ సాగింది. నల్లటి కాగితాన్ని కప్పి ఉంచినప్పటికీ కాథోడ్ ట్యూబ్ నుంచి ఏవో అజ్ఞాత కిరణాలు వెలువడి బేరియం ప్లాటినో సైనైడ్ స్ఫటికం మీద పడి అది మెరిసేటట్లు చేసిందని ఆయన ఊహించ గలిగాడు. ఈ కిరణాలను కాగితం గుండా, చెక్క గుండా, లోహపు పలకల గుండా ప్రయాణం చేయ గలవని యీయన కనుగొన్నాడు. ఈ కిరణాలు కూడా ఓ రకమైన కాంతి కిరణాలే అని అయితే వీటి తరంగ దైర్ఘ్యం చాలా తక్కువ కావటం వల్ల మనుషుల కళ్ళకు కనిపించ వని రాయింట్జన్ వెల్లడిం చాడు. మామూలు కాంతి కిరణాలే ఫోటోగ్రాఫిక్ ప్లేట్ల మీద ప్రభావం చూపుతూ ఉండగా, యీ కిరణాలు మాత్రం చూపకుండా ఉంటాయా అనే ఆలోచన రాయింట్ జెన్ కి రావటం – శాస్త్ర ప్రపంలో ఒక సరి కొత్త అధ్యాయానికే కారణ భూతమైనది. ప్రయోగం చేయటం కోసం రాంట్జెన్ ఫోటో గ్రాఫిక్ ప్లేటు మీద తన భార్య చేతిని ఉంచి యీ కిరణాలను ప్రసారం చేసి ఫోటోను డెవలప్ చేసి చూసి ఆశ్చర్య పోయాడు. చేతి ఎముకలు ఉంగరంతో సహా ఆ ఫోటో లో వచ్చింది. చుట్టూ మాంసం ఉన్నట్లు మసక మసకగా ఉంది. అంటే సజీవంగా ఉన్న మనిషి కంకాళాన్ని ఈ కిరణాల ద్వారా ఫోటో తీయవచ్చని స్పష్టంగా తేలింది.దురదృష్ట వశాత్తు రాంట్జెన్, ఆయనతో కలిసి పనిచేసిన మరో ఇద్దరు పరిశోధకులు యీ ఎక్స్ కిరణాల తాకిడికే క్రమ క్రమంగా మరణించాడు. ఈ ఎక్స్-కిరణాల వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతు న్నప్పటికీ వాటిని మితిమీరి వాడితే మాత్రం ప్రమాదం తప్పదని,యీ కారణంగానే ఎక్స్-కిరణాలను నిరంతరం గురి కాబట్టే రాంట్జెన్ ఆ కిరణాల ప్రభావం గానే చని పోయాడని రుజువైంది. రేడియో ధార్మికత నుండి రక్షించు కొనుటకు సీసపు కవచాలు వాడే కొద్దిమంది మార్గ నిర్దేశకులో ఆయన ఒకరు. ఆయన చేసిన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కులు కూడా తీసుకోలేదు. నోబెల్ బహుమతిగా వచ్చిన ధనమును వర్జ్ బర్గ్ విశ్వ విధ్యాలయమునకు విరాళంగా యిచ్చాడు. మొదటి ప్రపంచ యుద్ధం వల్ల యేర్పడే ద్రవ్యోల్బణం వల్ల రాంట్జెన్ చాలా పేదరికం లో మగ్గాడు. తన శేష జీవితాన్ని మునిచ్కి సమీపంలో గల విల్ హెల్మ్ లో గల యింటిలో గడిపాడు. ఆయన కోరిక ప్రకారం ఆయన వ్యక్తిగత, శాస్త్రమునకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు ఆయన మరణం తర్వాత నాశనం చేయటం జరిగింది.1901 లో రాంట్జెన్ కు మొదటి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి వచ్చింది. ఈ బహుమతి ఆయన ఎక్స్ కిరణాలు కనుగొని విశేష సేవలందించినందుకు గాను యివ్వ బడింది. కాని రాంట్ జెన్ ఆ బహుమతికి వచ్చిన ఆర్థిక ప్రతిఫలాన్ని తన విశ్వ విద్యాలయ మునకు దానమిచ్చాడు. పియరీ క్యూరీ వలే రాంట్జెన్ తన పరిశోధ నకు పేటెంట్ హక్కులను తిరస్కరిం చాడు. మానవాళికి తన పరిశోధన యొక్క ఫలితాలు ఉపయోగ కరంగా ఉండాలని, ఈ కిరణాలకు తన పేరు కూడా పెట్టరాదని కోరుకున్నాడు. రమ్ ఫోర్డ్ మెడల్ (1896), మాటె క్కీ మెడల్ (1896), ఎలియట్ క్రెస్సన్ మెడల్ (1897), భౌతిక శాస్త్రం లో నోబెల్ బహుమతి (1901) పొందాడు. నవంబరు 2004 లో పరమాణు సంఖ్య 111 గా గల మూలకానికి ఆయన పై గౌరవార్థం రాంట్జెనీయం అని ×ఖ్యూాజ సంస్థ నామకరణం చేసింది. ×ఖ్యూాా కూడా ఈ పేరును నవంబరు 2011 లో దత్తత తీసుకుంది.

# పాత్రోచిత మాటల మాంత్రికుడు

తెలుగు చిత్ర సీమ లో చెరగని సంతకం గణేష్ పాత్రో. సినిమాలను బట్టి, పాత్రలకు సమయోచితంగా, సందర్భాను సారంగా మాటలు రాయడంలో ఆయనకు ఆయనే సాటి. దర్శకుడి ఆలోచనలను అర్థం చేసుకుని, అందుకు అను గుణంగా సంభాషణలు రాయడం అన్నది మామూలు విషయం కాదు. అంత సులువు కానే కాదు. దర్శకుని మనోభావాలు ప్రతిబింబించేలా రచయిత సంభాషణలు రాస్తేనే సదరు సినిమా ప్రేక్షకుల ఆదరాన్ని చూర గొంటున్నదన్న మాట యదార్థం. కొందరు దర్శకులకు, కొందరు రచయితలతో కలిసి పనిచేయడం చాలా అనుకూలంగా ఉంటుంది. బహుశా, ఈ కారణంగానే చాలామంది రచయితలకు ఎక్కువమంది దర్శకులతో పనిచేసే అవకాశం దొరకదు. కానీ, గణేష్ పాత్రోకు తన సినీ రంగ కలిసి చేసిన ప్రయాణంలో దర్శకులందరూ వైవిధ్యాన్ని కోరుకునే వారే. వెండితెర మీద తమదైన ముద్ర వేదుకున్న వారే. బాల చందర్ తో పాటు, సింగీతం శ్రీనివాసరావు, క్రాంతికుమార్ వంశీ, కోడి రామకృష్ణ, ఇంకా నేటితరం దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల ఎవరి శైలి వాళ్ళది. తెలుగు వెండతెరపై ఎవరి ప్రత్యేకత వారిది. వారు కోరుకున్న విధంగా, వారి అభిరుచులకు అనుగుణంగా సంభాషణలు రాసి మెప్పించిన ఘనత మాత్రం గణేష్ పాత్రోదే. గణేష్ పాత్రో కథలు, నాటికలు సమకాలీన పరిస్థితులకి, మధ్యతరగతి కుటుంబాలలోని మనుషుల అంతరంగాలు, సంఘర్షణలకు ప్రతి బింబాలుగా నిలుస్తాయి. అందుకే దర్శకులు నిర్మాతలు ఆయన రచనలు ఇష్ట పడ్డారు. ప్రేక్షకులు ఆదరించారు. గణేష్ పాత్రో పేరు చెప్పగానే వెంటనే గుర్తుకు వచ్చే మరో పేరు కె. బాలచందర్. పందొమ్మిది వందల డెబ్భై, ఎనభై దశకాల్లో తెలుగు తెరమీద బాలచందర్, పాత్రో కాంబినేషన్ విజయాల పరంపర కొనసాగించు కుంది. బాలచందర్ దర్శకత్వంలో వచ్చిన ప్రతి చిత్రానికి తెలుగులో గణేష్‌పాత్రోనే సంభాషణలు రాశారు. బాలచందర్ తమిళ ఆలోచనలకు అచ్చ తెలుగు మాటలను అద్దిన రచయిత గణేష్ పాత్రో. అందుకే కాబోలు బాలు, స్వప్న, జానీ, సుహాసిని, బుచ్చిబాబు, విద్య, బేబీ.. ఈ పాత్రలేవీ కూడా పరభాషా దర్శకుడు సృష్టించినవన్న భావన కలగదు. సినిమాకు స్థానికత అద్దడంలో సంభాషణలది కీలకపాత్ర. బాలచందర్ దర్శకత్వం వహించిన మరో చరిత్ర, గుప్పెడు మనసు, ఆకలి రాజ్యం, రుద్ర వీణ, ఇది కథకాదు లాంటి పలు చిత్రాలు గణేష్ పాత్రోకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. దర్శకుడు కే.బాల చందర్‌తో గణేష్‌పాత్రో అనుబంధం విడదీయ రానిది. అందుకేనేమో బాలచందర్ మరణించిన రెండు వారాలకు గణేష్ పాత్రో ఆయనను అనుసరించి వెళ్లడం గమనార్హం. సీనియర్ దర్శకుడు కోడి రామకృష్ణ, గణేష్‌పాత్రోల కలయికలో 40 చిత్రాలు తెరకెక్కడం విశేషం. ముఖ్యంగా భార్గవ ఆర్ట్స్ పిక్చర్స్ అధినేత దివంగత ఎస్ గోపాల్ రెడ్డికి ఆస్థాన రచయితగా గణేష్‌పాత్రో వ్యవహరించారు. అలాగే, ప్రముఖ దర్శకుడు క్రాంతికుమార్‌తో కలసి పలు చిత్రాలకు



పనిచేశారు. గణేష్‌పాత్రో స్వాతి చిత్రానికి 1983లో, రుద్రవీణ చిత్రానికి గాను 1988లో ఉత్తమ నంది అవార్డులను అందుకున్నారు. మయూరి చిత్రానికి గాను ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా నంది అవార్డును దక్కించు కున్నారు. 2009లో ఆయన అభిమానంగా ప్రేమించే అక్కినేని నాగేశ్వరరావు పురస్కారాన్ని, 2013లో మనసు కవి ఆత్రేయ బిరుదును అందుకున్నారు. గణేష్ పాత్రో విజయ నగరం జిల్లా పార్వతీ పురంలో 1945 జూన్ 22న ఆది లక్ష్మీనారాయణ పాత్రో, సూర్యకాంతం దంపతులకు జన్మించారు. గణేష్ పాత్రో తండ్రి, పార్వతీపురం దగ్గర ఒక చిన్న గ్రామానికి కరణంగా పనిచేసేవారు. గణేష్ ప్రాథమిక విద్య అక్కడే సాగింది. పార్వతీ పురంలో ఉన్నత చదువులు చదువుతూ, నాటకాలలో నటించడం ప్రారంభించారు. పాఠశాల పుస్తకాలతో పాటు సాహిత్యాన్ని కూడా చదవటం ప్రారంభించారు. పీ.యూ.సి పూర్తయిన తర్వాత పై చదువులకు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో చేరారు. అక్కడ విశ్వ విద్యాలయ సాంస్కృతిక సంఘానికి జాయింట్ సెక్రటరీగా నాటకాలు వ్రాయటం, వాటిని రంగస్థలంపై ప్రదర్శించడం ప్రారంభించారు. చిన్నప్పటి నుంచే నాటకాలు రాయడం, నటనపై గణేశ్ పాత్రో ఆసక్తి పెంచుకున్నారు. 'పావలా', 'కొడుకు పుట్టాల', 'ఆలోచించండి' వంటి పలు నాటకాలతో రచయితగా ప్రాచుర్యం పొందారు. ఇందులో 'కొడుకు పుట్టాల' నాటకానికి అంతర్జాతీయ పురస్కారం లభిం చింది. ఈ నాటకం పలు భాషల్లో అనువాదం కావడంతో పాటు ఆకాశవాణి, దూరదర్శన్ లలో ప్రసారమై, పాత్రో కు గుర్తింపు తెచ్చాయి. 1970 ప్రాంతంలో రచన ప్రారంభించిన గణేష్ పాత్రో అయిదేళ్ళ కాలంలో ప్రథమ శ్రేణి నాటక కర్తగా పేరు తెచ్చుకున్నారు. రచనలు చాలా తక్కువే అయినా, వ్రాసిన ప్రతి నాటిక, నాటకము రంగస్థలం మీద రక్తి కట్టి రసజ్ఞుల మెప్పు పొందింది. కథా వస్తువును పరి గ్రహించడంలో, కథనంలో, పాత్ర చిత్రణలో, సన్నివేశాల మేళవింపులో, మాటల కూర్పులో నిత్య నూతన పరిమళాన్ని వెదజల్లిన ప్రతిభాశాలి గణేష్ పాత్రో. సంఘటనల ద్వారా సమస్యను శక్తివంతంగా ఆవిష్కరించటం అయన రచనా విధానంలో ప్రత్యేకత. మృత్యుం జయుడు, తెరచి రాజు, తరంగాలు, అసుర సంధ్య నాటకాలూ, కొడుకు పుట్టాల, పావలా, లాభం, త్రివేణి, ఆగండి! కొంచెం ఆలోచించండి మొదలైన నాటికలు తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని దోచుకున్న ఉత్తమ రచనలు. 1970 నుండి 1990ల వరకు అనేక సినిమాలకు సంభాషణలు, కథను సమకూర్చారు.125కు పైగా చిత్రాలకు కథలు, మాటలను అందించారు. పదిహేనేళ్ళ విరామానంతరం సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాకు సంభాషణలు సమకూర్చారు. "హలో గురూ ప్రేమ కోసమేరా ఈ జీవితం"... నిర్ణయం సినిమాలో పాట రాశారు. అదే ఆయన సంభాషణలు రాసిన చివరి చిత్రం. ఆయన సినీ సంభాషణలు సమకూర్చిన చిత్రాల్లో సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నిర్ణయం, సీతారామయ్య గారి మనవరాలు, రుద్రవీణ, తలంబ్రాలు, ప్రేమించు పెళ్ళాడు, మయూరి, మనిషికో చరిత్ర, గుప్పెడు మనసు, ఇది కథ కాదు, మాపల్లెలో గోపాలుడు ఇలా పలు హిట్ చిత్రాలు ఉన్నాయి.సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (2013) (సంభాషణలు, శ్రీకాంత్ అడ్డాలతో కలిసి), 9 నెలలు (2001), నిర్ణయం (1991) (సంభాషణలు, పాటలు), సీతా రామయ్య గారి మనవరాలు (1991), రుద్రవీణ (1988), గౌతమి (1987), తలంబ్రాలు (1986), ప్రేమించు పెళ్ళాడు (1985), మయూరి (1984), మనిషికో చరిత్ర (1984), గుప్పెడు మనసు (1979) (సంభాషణలు), ఇది కథ కాదు (1979), మరో చరిత్ర (1978), అత్తవారిల్లు (1976) తదితర చిత్రాలకు పనిచేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ చెన్నైలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొంది, గణేష్ 69 ఏళ్ళ వయసులో 2015, జనవరి 5న తెలుగు సినిమా పుస్తకంలో చెరగని సంతకం చేసి కన్నుమూశారు.

# ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక వసతులకు కల్పనకు అవసరమైన చర్యలు





## కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్

**ఉప్పల్,జనవరి 04 (సూర్యరేఖ)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెవలప్మెంట్ కమిటీ సమావేశం స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అధ్యక్షతన ఉప్పల్ ప్రాదమిక అరోగ్య కేంద్రంలో శనివారం జరిగింది.ప్రతి ఏడాది లాగా ఈ సంవత్సరం కూడా రూ.30 వేలు ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయించడం జరిగిందని,వాటిని ఆసుపత్రి అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని అన్నారు.గతంలో లేబర్ రూమ్ మెయిన్ డోర్ బాగు చేశామని, అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పేషంట్ల బెడ్లను కొత్త బెడ్లు మార్చామని, చిన్న చిన్న పనులు బోర్ మోటర్, ఫ్యాన్లు రిపేర్లు చేయడం జరిగిందని, ఈసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఇంటీరియర్ వాల్ పెయింటింగ్,వాష్ బేసిన్, ఫ్యాన్లు, లైట్లు మార్చాలని సమావేశంలో తీర్మానించారు.ఇంకా ఏమైన అవసరాలు ఉంటే కార్పొరేటర్ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరిస్తామని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్. సౌశీల్య రాణి, డాక్టర్. సంధ్య రాణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.


## పోగొట్టుకున్న మొబైల్ ను బాధితునికి అప్పగింత..

**ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి..**




**నిజాంపేట,జనవరి4(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన లద్ద ప్రభాకర్ మొబైల్ ఫోన్ 3 రోజుల క్రితం పొలం వద్దకు వెళ్తుండగా పోగొట్టుకోవడం జరిగింది. బాధితుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేసుకోగా పోలీసులు సిఈఐఆర్ వెబ్సైట్ ద్వారా ఫోన్ ను ట్రాప్ చేసి బాధితుడికి ఫోన్ అందించడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మొబైల్ ఫోన్ పోయినట్లయితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లయితే సీఈఐఆర్ ద్వారా ఫోన్ తిరిగి పొందవచ్చు అన్నారు.

## మండల శాఖ ఆధ్వర్యంలో తపాస్ క్యాలెండర్ ఆవిష్కరణ..




**నిజాంపేట,జనవరి4(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం,నిజాంపేట మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధి కారి యాదగిరి ఆధ్వర్యంలో తపస్ క్యాలెండర్,డైరీని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్షులు ఉమ్లా నాయక్,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,సంఘ సభ్యులు రవీందర్, ప్రవీణ్, క్రిష్ణ,గణేష్, సాగారిక,మన్మధ, అరుణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ,ఉద్యాన,వెటర్నరీ(ఫిష రీస్) డిగ్రీ కోర్సుల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 6 న స్పాట్ కౌన్సిలింగ్..

**రాజేంద్రనగర్,జనవరి 04** వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ(ఫిషరీస్)డిగ్రీ కోర్సుల్లో జనరల్,ప్రత్యేక కోటాలో ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డి.శివాజి తెలిపారు.జనరల్ కోటాలోని సీట్ల భర్తీ కోసం జనవరి 6వ తేదీ ఉదయం 10 గంటలకు రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం లోని ఆడిటోరియంలో ఈ కౌన్సిలింగ్ జరగనుంది.అదే విధంగా ప్రత్యేక కోటాలోని సీట్ల భర్తీ కోసం అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఆడిటోరియంలోనే కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ శివాజి వివరించారు.ఎప్ సెట్-2024లో ర్యాంకులు పొంది,ఇది వరకే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ ఈ కౌన్సిలింగ్ కి హాజరు కావొచ్చు.వివిధ కోర్సుల్లోని ఖాళీలు,ఫీజులు తదితర పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో చూడవచ్చని రిజిస్ట్రార్ శివాజి సూచించారు.

## రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం






**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)**ట్రాఫిక్ నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి అన్నారు.రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో శనివారం ఉప్పల్ ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో వాహన దారులకు సీటు బెల్టు ఎందుకు పెట్టుకోవాలో అవగాహన కల్పించడంతోపాటు,క్యాబ్ డ్రైవర్లకు ట్రాఫిక్ సూచనలు చేసి అవగాహన కల్పించారు.రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలు పాటించాలని పేర్కొన్నారు.ప్రయాణాల్లో జాగ్రత్తలు తీసుకోవ డం వల్ల రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని,మన ప్రాణాలతో పాటు..ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోగలమని సూచించారు.తప్పుడు పార్కింగ్ ర్యాస్ డ్రైవింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ...డ్రైవింగ్ చేయవద్దని అవగాహన కల్పించారు. అదేవిధంగా ట్రాఫిక్ నియమా నిబంధనాలను తప్పనిసరిగా పాటించాలని క్యాబ్ డ్రైవర్లకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐ బాలనరేష్,ఏఎస్ఐ మాధవరావు,ట్రాఫిక్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత మత్తుపదార్థాలపై ప్రజలకు కళాబృందం చే అవగాహన..



**నిజాంపేట,జనవరి4(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో శనివారం మెదక్ జిల్లా కలెక్టర్,జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు గ్రామంలో మత్తు పదార్థాలపై ప్రజలకు కళాబృందం చే పాటల ద్వారా అవగాహన కల్పించామన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలలో యువకులు గంజాయి మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని అట్టి వాటికి దూరంగా ఉండాలని సారధి కళాకారులచే పాటల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించామన్నారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాల న్నారు.ఈ కార్యక్రమంలో సారధి కళాకారులుయెల్ల సిద్ధులు,కారంగుల మాధవి,శివోల్ల కృష్ణ,బిట్ల ఎల్లయ్య,సందుర్ల శేఖర్,జింక దేవదాస్,టెక్మాల్ విజయ లక్ష్మి,ఆస.రామారావు, కమ్మరీ నరసయ్య, తుమ్మల ఎల్లయ్య, బండారు నర్సయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కలకు వింత వ్యాధి..

**భయాందోళనలో గ్రామస్తులు..**





**కొల్చారం,జనవరి 04(సూర్యరేఖ)** కొల్చారం మండలంలో వివిధ గ్రామాలలో వీధి కుక్కలకు వింత వ్యాధి సోకడంతో ప్రజలు భయంతో వణికిపోతున్నారు. పాఠశాల విద్యార్థులు బడి పాట పట్టాలంటే ఏ కుక్క కాటు వేస్తుందోనని విద్యార్థి, విద్యార్థినులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ మధ్య కాలంలో ప్రతి గ్రామాలలో చికెన్ వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడే విదిల్చడంతో వాటిని తిం టున్న వీధి కుక్కలు ఎలర్జీతో బాధపడుతూ కొల్చారం మండలంలో చిన్న ఘనపూర్,రంగంపేట్, వివిధ గ్రామాలలో సంచరిస్తున్నాయి.వీటితో ఉండే పలు వీధి కుక్కలకు కూడా ఈ అంటు వ్యాధుల వ్యాపించి తీవ్రమైన ఎలర్జీ వ్యాధి బారిన పడుతున్నాయి.దీనిపై గ్రామ పంచాయతీ అధికారులు కానీ పశువైధ్యులు దృష్టి సారించకపోవడంతో స్థానికులు తీవ్ర భయందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలర్జీ వ్యాధి బారిన బడిన వీధి కుక్కలను గుర్తించి వాటికి సరైన వైద్యం అందించాలని పలువురు కోరుతున్నారు.అలా కాకుండా వాటిని కట్టడి చేయాలని, ఈ ఎలర్జీ బారి పడిన కుక్కల నివారణ చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు, పలువురు వేడు కుంటున్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)**ఉప్పల్ మినీ శిల్పారా మంలో వరనాథపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం వీణ అయ్యర్ భరతకళాక్షేత్రం శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది.పూర్వ రంగం, పుష్పాంజలి, ప్రాణవాకారం, జనుత శబ్దం,భామాకలాపం,తిల్లాన తరంగం మొదలైన అంశాలను కాశిక, తన్వి, లావణ్య, సాన్విక, శ్రీనిధి, గగన, హారిణి, కీర్తన, రిత్విక, మౌనిక, సాయి మనస్విని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..



**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)** బీరప్పగడ్డ వెస్ట్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు నూతన సంవత్సరం క్యాలెండర్ ను శనివారం బీరప్ప గడ్డలోని శ్రీ తేనె లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు స్వామివారి ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ ప్రతినిధి రాచకొండ శివకుమార్ మాట్లాడుతూ...బీరప్ప గడ్డ వేస్ట్ కల్చర్ అసోసియేషన్ కాలనీ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రాచకొండ శివకుమార్,టీ.లక్ష్మీనారాయణ,ఎస్.కృష్ణ,ఎస్.నాగరాజు,పి.శ్రీనివాస్,ఎం.నవీన్,ఎస్.నరేం దర్,ఎస్.మణికంఠ సిహెచ్.కిరణ్ కుమార్,బి.ఈశ్వర్, పి.శివకుమార్,ఎస్.మధు,పి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్



**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)** నాచారం డివిజన్లోని పలు సమస్యలపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ శనివారం కలిసి సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా నాచారం పాత గ్రామంలో నిర్మిస్తున్న సిమెంటు రోడ్డు పనులు ఇంకా కొంతమేర నిలిచిపోవ డం జరిగిందని తక్షణమే మిగతా సిమెంటు రోడ్డులకు నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. అలాగే హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు, పటేల్ గుంట చెరువులలో గుర్రపు డెక్క తిరిగి విపరీ తంగా వచ్చి చేరిందని దీనివల్ల నాచారం ప్రజలు దోమలతో ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని రావడం జరిగింది.పటేల్ కుంట చెరువు,హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువులపై వాకింగ్ ట్రాక్ ఏర్పాటు విషయమై,చాలాకాలంగా వీధి దీపాలు లేక చాలా ప్రాంతాలు చీకటిగా ఉంటుందని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజనశేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది





**గడిచిన పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తిరిగి పట్టాలెక్కించింది..**

**రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు**



**గండిపేట్,జనవరి 04** ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని,ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.నార్సింగి మున్సిపాలిటీ పరిధి వట్టినాగులపల్లిలోని టీజీ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో శనివారం జరిగిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ దయానంద్ లతో మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ...గడిచిన పదేళ్లుగా నిలిచిపోయిన ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం తిరిగి పట్టాలెక్కించిందని అన్నారు.కొలువుల భర్తీ ప్రక్రియలో ఏర్పడిన న్యాయపరమైన ఇబ్బందులను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ నియామక పత్రాలను అందజేస్తున్నామన్నారు. హోంశాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు.

**మీ సేవలు అమోఘం..**

అగ్నిమాపక శాఖ సిబ్బంది సేవలు అభినందనీయమని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఖమ్మంలో వరదలు తలెత్తినప్పుడు ఫైర్ సిబ్బంది అందించిన సేవలు అమోఘమన్నారు.ప్రజల ప్రాణ, ఆస్తి కాపాడటంలో ఫైర్ సిబ్బంది కీలకం వ్యవహరించారన్నారు.ఎక్కడ విపత్తు తలెత్తినా మేమున్నామంటూ రంగంలోకి దిగి ప్రజల ప్రాణాలను కాపాడుతున్నారని ప్రశంసించారు.ఏడాది వ్యవధిలోనే అగ్నిమాపక శాఖకు సంబంధించిన విభాగాల్లో 878 మందిని రిక్రూట్ చేశామని,రాబోయే రోజుల్లో ఈ శాఖను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. అగ్నిమాపక శాఖ సిబ్బందిపై గురుతర బాధ్యత ఉందని, విపత్తులు తలెత్తినప్పుడు ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ముందుండాలని సూచించారు.4 నెలల కఠోర శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన 196 మంది డ్రైవర్ ఆపరేటర్లకు అభినందనలు తెలిపారు.ఉద్యోగాల్లో చేరిన తర్వాత నీతి, నిజాయితీగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవి గుప్తా,ఫైర్ డీజీ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 25 మొబైల్ లు రికవరి.

**ఎస్పీ ఆదేశానుసారం భాదితులకు అందించిన తూప్రాన్ డి.ఎస్పీ వెంకట్ రెడ్డి**




**మెదక్,జనవరి 04(సూర్యరేఖ)** సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 25 మొబైల్ లు రికవరి చేయడం జరిగిందని తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి తెలిపారు.శనివారం తూప్రాన్ డి.ఎస్పీ వెంకట్ రెడ్డి వివరాలను వెల్లడించారు.నర్సాపూర్ పోలీస్ స్టేషన్ పరిదిలో 16 మొబైల్స్ ను కౌడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో 7 మొబైల్స్ అదే విధంగా చిలపిచేడ్ పరిదిలో 2 మొబైల్స్ ను రికవరీ చేసి బాధితులకు అందచేయడం జరిగిందని,ఫోన్ పోగొట్టుకొన్న వ్యక్తులు పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఫోన్ నెంబర్ ను ఐఎంఈఐ నంబర్ ను సిఇఐఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేయడం జరిగింది.శనివారం మొబైల్స్ దొరికిన వద్ద వారి నుండి రికవరీ చేసి సంబంధిత భాదితులకు అప్పగించడం జరిగింది.ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే,లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించిన వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఇఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని,ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యుటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీసుస్టేషన్ లో ఒక పోలీసు అధికారిని ఈసిఐఆర్ పోర్టల్కి భాద్యతాదికారిగా నియమించడం జరిగినది అని,అతనిని పోలీసు స్టేషన్ కు వెల్లి సంప్రదించిన అతను ఈసిఐఆర్ పోర్టల్లో నిక్షిప్తం చేస్తాడు. తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.మొబైల్స్ ను రికవరీ చేయడంలో కృషి చేసిన సిబ్బందికి అభినందించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ సిఐ జానారెడ్డి,కౌడిపల్లి ఎస్ఐ రంజీత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆవోపా రంగారెడ్డి జిల్లా అర్బన్ 2 అధ్యక్షులుగా బొడ్డు శ్రీధర్,మహిళా అధ్యక్షురాలుగా గజ్జల స్రవంతి నియామకం







**సంతోషం వ్యక్తం చేసిన బొడ్డు శ్రీధర్,గజ్జల స్రవంతిలు**

**అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని వ్యాఖ్య**

**రాజేంద్రనగర్,జనవరి04** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య ఆఫీసర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అర్బన్ 2 అధ్యక్షులు బొడ్డు శ్రీధర్,మహిళా విభాగపు అధ్యక్షురాలు గజ్జల స్రవంతిలను రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ నియమించారు.ఈ సందర్భంగా మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ. ఆర్యవైశ్య ఆఫీసర్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అభివృద్ధికి నియమితులైన వారు కృషి చేయాలని అన్నారు. అందరూ సమిష్టిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర కమిటీ సహాయ సహకారాలు ఉంటాయని వివరించారు.అనంతరం బొడ్డు శ్రీధర్,గజ్జల స్రవంతిలు మాట్లాడుతూ...తమపై నమ్మకంతో ఆవోపా అసోసియేషన్ బాధ్యతలను అప్పగించడం సంతోషంగా ఉందని అన్నారు.తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామని అన్నారు. అసోసియేషన్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు.అందరినీ సమన్వయం చేసుకుంటూ అసోసియేషన్ బలోపేతానికి పాటు పడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాసే దమ్మున్న పత్రిక “ఆంధ్రప్రభ”

**ఆంధ్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి..**




**నిజాంపేట,జనవరి4(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి,చేతుల మీదుగా ఆంధ్రప్రభ దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...87 సంవత్సరాలుగా పత్రికా రంగంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో సమస్యల పరిష్కారానికి కేంద్ర బిందువుగా ఆంధ్రప్రభ మారిందన్నారు.నిజాలను నిర్భయంగా రాసి ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకవస్తున్న ఆంధ్రప్రభ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకట్ రెడ్డి,రైటర్ వినోద్,ఆమని, నవీన్,నిజాంపేట మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ చంద్రకాంత్ గౌడ్,దుర్గయ్య, దుబాసిసంజీవ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్న

**ఆకారపు అరుణ్ కుమార్ పటేల్**




**ఉప్పల్,జనవరి 04 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని నూతన సంవత్సరం -2025 పురస్కరించుకొని శనివారం ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్యమంత్రి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని సూచించారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా హ్యాట్రిక్ సాధించిన ఆకారపు అరుణ్ పటేల్ ను రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.పార్టీ ప్రతిష్ట కోసం అహర్నిశలు పనిచేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ తెలిపారు.

## అర చేతిలో అంతర్జాలంతో జాగ్రత్త..

**సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలి..**

**లేదా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు..**

**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి**




**మెదక్,జనవరి04(సూర్యరేఖ)**జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఇటీవల మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగిన సైబర్ నేరాన్ని ప్రస్తావిస్తూ..ఒక వ్యక్తి ఫోన్ బాలానగర్ వద్ద దొంగిలించబడినది.నెల రోజుల తరవాత కొత్త సిమ్ ని తీసుకొని రిచార్జ్ చేసాడు.3 రోజుల తరవాత ఏటీఎం వద్ద నగదును డ్రాచేసి, బ్యాలెన్స్ చెక్ చేయగా బ్యాలెన్స్ తక్కువగా ఉన్నట్లు గుర్తించి వెంటనే మిని స్టేట్మెంట్ తీసుకున్నాడు. సుమారు లక్ష రూపాయలు మూడు రోజులలో ఆరు ట్రాన్సాక్షన్లు జరిగినట్టు గుర్తించాడు.వెంటనే బ్యాంక్ మేయిన్ బ్రాంచ్ కి వెళ్ళి డెబిట్ కార్డు బ్లాక్ చేయించినాడు.అప్పుడు ఫిర్యాదుదారుడు సైబర్ నేరానికి గురి ఆయనని గమనించి,అతను 1930కి కాల్ చేసి ఫిర్యాదు లేవనెత్తాడు.బ్యాంక్ ఖాతాల పాస్ వర్డ్స్,ఓటిపి లు ఎవరికి పడేతే వారికి ఇవ్వకుండా ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలి.అపరిచితుల నుండి కాల్స్ వచ్చినప్పుడు మన ఫోన్ కీబోర్డుపై వారు చెప్పిన నంబర్స్ ఎంటర్ చేయవద్దు.అపరిచిత వ్యక్తులు పంపిన లింక్స్ పై క్లిక్ చెయ్యకండి.వాళు ్ళ పంపిన ఎలాంటి యాప్స్ (ఏపీకే ఫైల్స్) ఇన్స్టాల్ చెయ్యకండి.

# మీ రక్షణే మా లక్ష్యం భద్రతే మా బాధ్యత






**అల్లాదుర్గ్ సిఐ రేణుకరెడ్డి**

**మెదక్,జనవరి 04(సూర్యరేఖ)** ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని,శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అల్లాదుర్గ్ సిఐ రేణుకరెడ్డి అన్నారు.రోడ్ సేఫ్టీ వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతరం టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలకు వాహనాలు నడిపే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు,చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గ్ సిఐ రేణుకరెడ్డి మాట్లాడుతూ. నేరాలు నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యమని అన్నారు.కొద్ది పాటి నిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాలను ప్రజలు గ్రహించాలని,మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితె కలిగే నష్టాలను కళ్లకు కటినట్టు ప్రజలకు వివరించడం జరిగింది.

**తీసుకోవలసిన జాగ్రత్తలు..**

కారు నడిపే రహదారులు ఎల్లప్పుడూ సీటు బెల్టుని పెట్టుకోవాలని,రహదారి పరిస్థితులకు అనుగుణంగా నిర్ణీత వేగంతో వెళ్లాలి..డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్‌లు,ఆహారం,ఇతర పరధ్యానాలను దూరంగా ఉండాలన్నారు.టైర్లు,బ్రేక్‌లు,లైట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి,ఇతర డ్రైవర్ల చర్యలను అంచనా వేయండి..ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉండండి.. నియమించబడిన జీబ్రా క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రోడ్డు ను దాటండం సురక్షితం, ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఎల్లప్పుడూ పాటించాలని ఈ సందర్భంగా సిఐ రేణుకరెడ్డి తెలిపారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శిలను సన్మానించిన నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,జనవరి 04(సూర్యరేఖ)** మల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘానికి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన కర్రోల్ల శంకర్,ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మెండ రఘువరన్ లకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కరూర్ల శంకర్ ప్రధాన కార్యదర్శి రఘువరన్ లు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టి అందరి మన్నాళ్లు పొందుతారని ఆకాంక్షించారు. అంబేద్కర్ యువజన సంఘం చేపట్టే కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని నెమలి అనిల్ కుమార్ పేర్కొన్నారు.అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మల్లాపూర్ లో ఎన్నో సేవా కార్యక్రమం చేపట్టాలని ఆయన సూచించారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలను పరిష్కరించాలి





**పెరిగిపోయిన దోమల బెడద,ట్రాఫిక్ సమస్య,**

**అస్తవ్యస్తమైన రోడ్లతో అవస్థలకు గురవుతున్న ప్రజలు**

**సమస్యను పరిష్కరించాలని మణికొండ మున్సిపల్**

**కమిషనర్ ని కోరిన బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి**


**గండిపేట్,జనవరి04** మణికొండ మున్సిపాలిటీలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని,వాటిని పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపకపోవడం బాధాకరమని ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపకార్యదర్శి బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజుల తరబడి పెండింగ్ లోని ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు అధికారులు ఆసక్తి చూపకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు.శనివారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఆ సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నెక్నాంపూర్, పుప్పాలగూడ,మణికొండ తదితర బస్తీలలో దోమల సమస్య తీవ్రంగా ఉందని అన్నారు.దోమలు విపరీతంగా పెరిగిపోయి అనేక విష జ్వరాలు వస్తున్నాయని అన్నారు. ప్రధానంగా చిన్నారులు, వృద్ధులు మహిళలు అనేక ప్రమాదకర వ్యాధుల భారీన పడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు దోమల నివారణకు సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు స్థానికంగా రోడ్లు సరిగా లేవన్నారు.ప్రయాణాలు చేసే క్రమంలో ప్రయాణికులు అనేక ఇబ్బందులను చవిచూడాల్సి వస్తుందని తెలిపారు.కొన్ని సందర్భాల్లో ప్రమాదాలను సైతం ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన చెందారు. రోడ్లను బాగు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. దీంతోపాటు స్థానికంగా ట్రాఫిక్ సమస్య ప్రజలను విపరీతంగా వేధిస్తుందని అన్నారు.ట్రాఫిక్ కారణంగా ప్రయాణాలు చేసే క్రమంలో గంటల తరబడి ట్రాఫిక్ లోనే మగ్గిపోవాల్సి వస్తుందని తెలిపారు.ఈ మేరకు ట్రాఫిక్ ఉన్నతాధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పద్మారావు,నవీన్ కుమార్, ప్రసాద్,గణపతి రాజు,జాఫర్,విజయ భాస్కర్, సుజాత, స్వప్న, రాధిక,రూపా,అనితా,విజయలక్ష్మి,ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,కార్యదర్శి ఆరీఫ్ మొహమ్మద్ కార్యవర్గ సభ్యుడు బొడ్డు శ్రీధర్,స్థానిక నాయకులు ముత్తంగి లక్ష్మయ్య,గుట్టమీద నరేందర్, రాజేంద్ర ప్రసాద్,మాల్యాద్రి నాయుడు, బుద్ధోల్ బాబు, కిరణ్, షేక్ ఆరిఫ్, విఠల్, భాను,రేఖ,మంజు తదితరులు పాల్గొన్నారు.

## బండారి సంతోష గంగాధర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు.



**శివంపేట,జనవరి 04(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు,జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత,బీసీ నాయకులు బండారి సంతోష గంగాధర్ దంపతులు 19వ వివాహవసంతం పూర్తిచేసుకుని 20వ వివాహ వాసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా బిజిఆర్ యువసేన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బిజిఆర్ యువసేన సభ్యులు మాట్లాడుతూ.. ఇలాంటి ప్రజా నాయకుడు మునుముందు చాలా సేవా కార్యక్రమాలు చేసి ఇలాంటి పెళ్లి రోజులు చాలా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## నేడు గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ లేని ప్రాంతాలు..



**రాజేంద్రనగర్,జనవరి04** గగన్ పహాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గగన్ పహాడ్,గోల్డ్ డ్రాఫ్,ఆర్ఇసి, శాతంరాయి, మెట్రో మాల్ విద్యుత్ ఫీడర్ల ప్రాంతాలైన గగన్ పహాడ్ ప్రధాన రహదారి,గ్రామం,సుచిర్ ఇండియా,పాశంబండ, అరంఘర్ పరివార్ డాబా, ఆర్ఇసి,ప్రెస్టేజ్ ప్రాంతం,విఎన్ఆర్,పారిశ్రామిక వాడ,డ్రీమ్ ఇండియా,గోల్డ్ డ్రాప్,బుద్వేల్ స్టేషన్ వెంకటేశ్వర కాలనీ పాటేద్దాం ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.ఈ అంతరాయానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## నా భూమిని కాజేయాలని కుట్ర

**అమ్మాలంటూ ఒత్తిడి**


**సరిహద్దులు జరుపుతూ ఇబ్బందులకు గురి చేస్తుండ్రు..**

**భూ బాధితుడు ఎంటి పరశురాములు...**



**రామాయంపేట,జనవరి04(సూర్య రేఖ)** మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో తన భూమిని అమ్మాలని పలుమార్లు ఒత్తిళ్లు చేస్తే అమ్మకపోవడంతో చుట్టుపక్కల ఉన్న ఇద్దరు రైతుల సరిహద్దులు ఉన్న ఒడ్లు జరుపుకుంటూ ఇబ్బందులు పెడుతున్నారని నిజాంపేట మండలం రజకుపల్లి గ్రామానికి చెందిన రైతు పరశురాములు ఆవేదన చెందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభాగాన్ని తగ్గించే ప్రయత్నం చేయడంతో పాటు ఎలాగైనా అమ్మాలంటూ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తనకు ఒక 1.07 ఎకరాల భూమి నిజాంపేట రెవెన్యూ శివారు పరిధిలో ఉందని తెలిపారు.అయితే తన భూమి పక్కనే ఉన్న మరో ఇద్దరు రైతులు తరచూ భూమి చదును చేసుకుంటున్నామని,ఉద్దేశంతో తన భూమిలోకి పద్దు దాటి రావడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో కూడా ఇలా జరిగితే గ్రామ పెద్దలతో పాటు అధికారులతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందని ఆయన తెలిపారు.అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం లేదని బోరున విలపించారు.అయితే తన భూమిపై కొందరు రియల్టర్లతో పాటు పక్కనే ఉన్న రైతులు కూడా కుట్ర పన్ని తన భూమిని అందించే ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని ఇబ్బందులు పెట్టిన తాను లొంగకపోవడంతో తరచూ ఓడ్లు జరుపుకుంటూ తన భూమిని ఒక ఎకరం ఏడు గంటల భూమిని విస్తీర్ణం తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంలో ఎవరికి చెప్పిన తన సమస్య పరిష్కారం కావడం లేదని ఎవరు కూడా స్పందించడం లేదని,పేద రైతు అయిన తనకు ఏమి చేయాలో అర్థం కావడం లేదని బోరున విలపించారు.ఒకవేళ తన భూమి విషయంలో ఇదే తరహాలో సమస్య పెరిగితే తనకు ఆత్మహత్య శరణ్యమని,తన ఆశలు భూమిపైనే ఉన్నాయని రైతు పరుశరాములు తెలిపారు.

# తనకు అవార్డు రావడం సంతోషంగా ఉంది..







**అవార్డుకు ఎంపిక చేసిన ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కు ధన్యవాదాలు..**

**అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచింది..**

**భగత్ సింగ్ అవార్డు గ్రహీత టీవీ9 జర్నలిస్ట్ బాలసుబ్రమణ్యం**

**రాజేంద్రనగర్,జనవరి04** జర్నలిస్ట్ వృత్తిలో అనేక సవాళ్లు ఎదురవుతాయని,వాటన్నింటినీ అధిగమిస్తూ ముందుకు సాగితేనే ప్రజలకు విలువైన వార్త సేవలను అందించడం సాధ్యమవుతుందని రాజేంద్రనగర్ టీవీ9 జర్నలిస్ట్ బాలసుబ్రమణ్యం అన్నారు.ట్విన్ సిటీస్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ అవార్డును ఆయన దక్కించుకున్నారు.శనివారం ఈ మేరకు సినీ హీరో అవినాష్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.అనంతరం జర్నలిస్టు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ...తనను అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందని అన్నారు.చాలా కాలం క్రితం ఎంతో మక్కువతో జర్నలిస్ట్ వృత్తిలో అడుగు పెట్టానని అన్నారు. తాను ఈ వృత్తిలో ఎన్నో ఒత్తిళ్లు,సవాళ్లను ఎదుర్కొన్నానని, అయినా తడపడకుండా ప్రజలకు నిరంతర వార్తలను సేకరించి అందిస్తున్నానని తెలిపారు.ప్రజలకు నిజం తెలియజేసే బాధ్యత తనపై ఉందని,ఈ మేరకు కర్తవ్య ధర్మాన్ని పాటిస్తూ వార్తలను సేకరించడం జరుగుతుందని వెల్లడించారు.తనకు ఈ అవకాశం దక్కినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని వివరించారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు






**- రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి....**

**- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ....**

**- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యతపై తనిఖీలు నిర్వహించాలి...**

**- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్.....**

**మెదక్/కొల్చారం,జనవరి04(సూర్య రేఖ)** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని,ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని,దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు.పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా,మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు.ఆర్బీ,పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.రవాణా శాఖ,పోలీస్ శాఖ,విద్యాశాఖ, రోడ్డు భవనాలు,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు.భారీ తుఫాన్లు,వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని,రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు.రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు.రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని,ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు.రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని,ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని,ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని,ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని,నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు.రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ..జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు.ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు,పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలో ఓ ప్రణాళిక ఉండాలని,దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని,అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్,అవగాహన లేమి డ్రైవింగ్ చేయడం,ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడం ప్రమాదాలు జరుగుతాయని ప్రమాదాల నియంత్రణకు జిల్లా యంత్రాంగంతో అనగా అవగాహన కార్యక్రమాల ద్వారా తోడ్పాటు అందించి ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని,2024 సంవత్సరంలో అధిక మొత్తంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు. అతి వేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల భారీన పడి ప్రాణాలు కోల్పోయి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడుతున్నాయని,రోడ్డు భద్రత మాసోత్సవంలో విస్తృతంగా పాల్గొని శాఖపరంగా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సర్దార్ సింగ్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,ఆర్టీసీ డిఎం సురేఖ,రెవిన్యూ, పోలీస్,రవాణా,అధికారులతో పాటు మెదక్,రామాయంపేట, నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లకు అవగాహన



**రామాయంపేట,జనవరి04(సూర్య రేఖ)** ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి 1 నుండి 31 వరకు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ రోడ్డు భద్రత నియంత్రణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ పేర్కొన్నారు.మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మెదక్ చౌరస్తాలో శనివారం ఆటో యూనియన్ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామాయంపేట ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్లు కృషి,సహాయాన్ని అందించడానికి వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.రోడ్డు నియమ నిబంధనలు పాటిద్దామని,ప్రజలను రోడ్డు ప్రమాదాల భారీన పడకుండా కాపాడుకుందామని అన్నారు.అలాగే ఓవర్ లోడ్ వాహనాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇన్సూరెన్స్ లేకుండా నడపవద్దని,ఒకవేళ రోడ్డు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ఆటో యూనియన్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఆరంగేట్రం తోని అద్భుత విలువిద్య ప్రదర్శన

**రాష్ట్రస్థాయి విలువిద్య పోటీలలో ప్రతిభ కనబరిచిన యువ జ్యోతి క్రీడాకారుడు**

**ఖమ్మం విలువిద్య పోటీలలో 30,40 మీటర్లలో మెరుగైన స్కోర్**

**మాస్టర్స్ విలువిద్య పోటీలకు రామాయంపేట కోచ్**






**రామాయంపేట,జనవరి04(సూర్య రేఖ)** అత్యంత దుర్వేదమైన ధనుర్విద్య ప్రాచీన కాలం నుంచి కూడా ఎంతో శ్రమకు వచ్చి శిక్షణ పొంది ఏకాగ్రతతో మాత్ర మే గురువు కనుసన్నలలో అనుక్షణం సాధన చేస్తుంటే లభించేది. ఆటలలో ఆటవిడుపు శరీరాన్ని కదిలించి బలాన్ని ఉపయోగించి విజయాన్ని సాధించ వచ్చు.కానీ ధనుర్విద్య శరీరము, మనసు,ఆత్మ కలయికతోనే ఏకాగ్రతతో సాధించవలసిన అత్యంత శ్రమతో కూడిన విలువిద్య.మనము ఎన్నో పురాణ,చరిత్ర కథలలో ఒక్కొక్క విల్లు కాదు కొన్ని సంవత్సరాలు ఏకాంత ప్రదేశంలో నిరంతరం గురువు శిక్షణలో మాత్రమే గురికాడుగా మారుతాడని తెలుస్తుంది.నేటి ప్రపంచ పోటీలలో కానీ,జాతీయ పోటీలలో కానీ విలువిద్య అత్యంత విలువైన,కష్టతరమైన విద్య.క్రీడలకు నవీన,యుగ చరిత్రలలో కనిపిస్తాయి.కానీ ధనుర్విద్య మనము దేవతలుగా కొలిచే రూపాలు విలువిద్యతో ముడిపడి ఉంటాయి. అద్భుతాలు,అనాంతాలు బాణాలతో సాధించే ఎన్నో యదార్ధ గాథలు మనకు గోచరిస్తాయి.ఆనాడు గురువు,ఒక వెదురు కట్టేతో ఏదైనా జంతువు నరంతో విలు విద్య నేర్చుకునేవారు.సులభమైన వస్తువులతో గురువు ఉంటే చాలు విద్య అభ్యసించేవారు.నేటి కాలంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారతదేశం కంటే అత్యంత ప్రభావంతో ప్రపంచ పోటీల్లో ముందంజలో ఉన్నాయి.వాటికి అనుకూలమైన ధనుర్ బాణాలను అత్యంత ఖరీదుతో ఏర్పాటు చేసుకున్నాయి.అందుకే ఎక్కువ శాతం ఈ పోటీలలో ఎవరు సామాన్య కుటుంబాల పిల్లలు పాల్గొనే పరిస్థితిలో లేదు,కానీ ఇండియన్ ప్రీమియర్ లిగ్‌లో మాత్రం దేశీయ విల్లులు బాణాలతో 30,40 మీటర్ల పోటీలలో క్రీడాకారులు ప్రతిభ కనబరచవచ్చు. కాంపౌండ్,రీకో పోటీలలో అతి ఖరీదైన విదేశీ అల్యూమినియం బిల్లులు మెటల్ బాణాలు వాడి 60 నుండి 70,80 మీటర్లలో లక్ష్యాన్ని చేదించాలి. రామాయంపేట యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అకాడమీ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాల క్రితం సామాన్య కర్రలతో,వెదురు పుల్లలతో సాధన చేపట్టింది.అది ఎంతో ప్రతిష్టగా తీసుకొని కొందరు ఆర్థిక సాయంతో మహారాష్ట్ర, రాజస్థాన్,మహబూబ్నగర్ ప్రాంతాల నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీకి సంబంధించిన విల్లులు,బాణాలను వస్తువులను తెప్పించుకొని సాధన చేయడం జరిగింది. టార్గెట్ లక్ష్యం సామాన్య ఫెర్దర్ కూడిన వాటిని ఏర్పాటు చేసుకొని శిక్షణ సాధన జరిగింది.సీఎం కప్ విలువిద్య పోటీలలో మూడు జిల్లాలలో విలువిద్య లేకపోవడం రామాయంపేట పట్టణం నుంచి పోటీలకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో డైరెక్ట్ గా రాష్ట్రస్థాయి విలువ పోటీలకు యువజ్యోతి స్పోర్ట్స్ అర్చరి అకాడమీ క్రీడాకారులు చేరుకున్నారు.కానీ ఆశ్చర్యకరమైన విషయము సాధనలో ఐదు నుండి 15 మీటర్ల వరకు మాత్రమే లక్ష్యాన్ని ఛేదించే క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో 30,40 మీటర్లు స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని,అక్కడ రాష్ట్రస్థాయి అర్చరి విభాగపు సీనియర్ క్రీడాకారులు కోచులు ప్రశంసించడం జరిగింది. రాష్ట్ర విలువిద్య నిర్వాహణ అధికారి శంకరయ్య పార్టిసిపేషన్ ధ్రువ పత్రాన్ని హర్షవర్ధన్ కు అందజేశారు.ఈ పోటీల్లో కాంపౌండ్ రీకో బాణాలు లేకపోవడంతో ముగ్గురు క్రీడాకారులు ఎంపికైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో కస్తూరి హర్షవర్ధన్ పాల్గొని నలభై మీటర్ల పోటీలలో 36 స్కోర్ 30 మీటర్ల పోటీలలో 46 స్కోర్ సాధించడం అద్భుతమైన విషయమని రామాయంపేట యువజ్యోతి అర్చరి అకాడమీ కోచ్ సత్యనారాయణ తెలిపారు.చెన్నైలో జరిగే మాస్టర్స్ అర్చరి పోటీలలో రాష్ట్ర కోచులు ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు.అతిపెద్ద టార్గెట్లో సాధించిన అనేక జిల్లాలున్న మెదక్ జిల్లా నుంచి మాత్రం అసాధ్యమైన పోటీలో మంచి స్కోర్ సాధించి రాష్ట్ర స్థాయిలో మెదక్ రామాయంపేట పేరు లెక్కించుకోవడం ఎంతో సంతోషకరమని ఆయన తెలిపారు. విలువిద్య అభివృద్ధికి,జాతీయ అంతర్జాతీయ పోటీలకు కావలసిన కాంపౌండ్,రికో విల్లు బాణాలకు ఎవరైనా ఆర్థిక సాయం అందిస్తే జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ విజయం పట్ల రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు, రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్,హౌస్ ఆఫీసర్ ఎస్సై బాలరాజు, మంజీరా విద్యాలయం ప్రిన్సిపల్ పుట్టి సురేష్,కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి,ముదిరాజ్ జిల్లా మహాసభ అధ్యక్షుడు పుట్టి రాజు,మార్నింగ్ స్టార్స్ క్రికెట్ సంఘం కో ఆర్డినేటర్ బసనపల్లి మల్లేశం,లయన్ రక్తదాత సమూహ కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి,మెదక్ జిల్లా నాగరాజు,వీఈటి లు నాగచందర్,పిడి కిరణ్ హర్షం వ్యక్తం చేశారు.

## మహమ్మద్ నబీ హత్యకు పాత కక్షలే కారణం

**- కొన్ని గంటల వ్యవధిలోనే హత్య కేసు ఛేదించిన ఉప్పల్ పోలీసులు**



**ఉప్పల్,జనవరి04(సూర్య రేఖ):**రామంతాపూర్ లో శుక్రవారం సాయత్రం జరిగిన హత్య కేసును ఉప్పల్ పోలీసులు కొన్ని గంటల్లోనే ఛేదించారు.పోలీసుల కథనం ప్రకారం.. హత్యకు గురైన మహమ్మద్ నబీ 2023 సంవత్సరంలో జాకీర్ హుస్సేన్ అనే వ్యక్తిని హత్య చేశాడు.దానికి ప్రతీకారంగా జాకీర్ హుస్సేన్ తమ్ముని కొడుకు రెహమాన్ (ఏసీ మెకానిక్,స్నేహితులు షోహెబ్ కద్రి (గేమ్ పాయింట్ లో క్యాషియర్),నర్సింగ్ (బైక్ మెకానిక్)లతో కలిసి పన్నాగం పన్ని మహమ్మద్ నబీని కిరాతకంగా కత్తులతో, బండరాళ్లతో బాలకృష్ణనగర్ మూసీ పరివాహక ప్రాంతాల్లో హత్య చేసి మృతదేహాన్ని పడేసి పరారయ్యారు.ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి,పోలీస్ సిబ్బంది సీసీ కెమెరాల ఆధారంగా శనివారం రెహమాన్,షాహెబ్ ఖాద్రి, నర్సింగ్ ను అంబర్ పేట్ లో పట్టుకొని పోలీసుస్టేషన్ కి తీసుకొచ్చి విచారించారు.జాకీర్ హుస్సేన్ ను చంపినందుకే కక్షతో మహమ్మద్ నబీని హత్య చేశామని ఒప్పుకున్నారు.కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని సీఐ ఎలక్షన్ తెలిపారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం







**సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి..**
**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ అధికారి ధారాసింగ్ నాయక్**

**రామాయంపేట,జనవరి04(సూర్య రేఖ)** సెంట్రల్ బ్యాంక్ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జోన్ అధికారి దారా సింగ్ నాయక్ అన్నారు. శనివారం రామయంపేటలో నూతనంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన బ్రాంచ్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో కంటే మరింత మెరుగైన సేవలు ఖాతాదాలకు అందిస్తామని తెలిపారు.అలాగే లోన్ సౌకర్యం మెరుగుపడిందని, సాధ్యమైనంత త్వరగా అందించే ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.తమ సిబ్బంది చాలా చురుకుగా పనిచేస్తున్నారని, ఖాతాదారులకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని వెంటనే నివృత్తి చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే కొందరు సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేసి బ్యాంకు నుండి చేస్తున్నామని చెప్పి వ్యక్తి వ్యక్తిగత వివరాలు అడిగి సైబర్ నిరాలకు పాల్పడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ క్రమంలో ఎవరికి కూడా బ్యాంకు నెంబర్లు చెప్పకూడదని అలాంటి ఫోన్లు వస్తే బ్యాంక్ కు వస్తామని చెప్పాలని సూచించారు.గోల్డ్ లోన్లు,హౌసింగ్ లోన్లు, వ్యాపార రుణాలు, తక్కువ వడ్డీకి ఇస్తున్నట్లు తెలిపారు.బ్యాంకు ముఖ్య ఉద్దేశం అందరూ ఆర్థికంగా ఎదగాలని దృక్పథంతో చాలా రకాల లోన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ హెడ్ కృష్ణమోహన్, బ్యాంక్ మేనేజర్ నాయక్, కౌన్సిలర్ దేమే యాదగిరి, టియుడబ్ల్యుజెఐజె యు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిజి శ్రీనివాస్ శర్మ,ఖాతాదారులు ఎన్ శెట్టి సంతోష్, బాబా చంద్రం,బ్యాంకు సిబ్బంది జన్ను ప్రసాద్, భరద్వాన్ పాన్ లాల్ తో పాటు వివిధ ప్రాంతాల నుండి సెంట్రల్ బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్ ప్లోజీవ్స్ కంపెనీలో జరిగిన పేలుడు

**ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు**
**యాదాద్రిలో అగ్ని ప్రమాదం.. ఒకరు మ్రుతి**



**నల్గొండ :** యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెద్దకందుకూరులో భారీ పేలుడు సంభవించింది. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు సంభవించడంతో ఒక కార్మికుడు మృతిచెందగా.. మరో 10 మంది కార్మికులకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు సంభవించడంతో కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో కంపెనీ నుంచి బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలిస్తున్నారు. పేలుడు సమాచారం అందుకున్న వెంటనే కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన వెంటనే సైరన్ మోగించి మిగతా కార్మికులను అప్రమత్తం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. ఘటన ఎలా జరిగిందన్న దానిపై ఆరా తీస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని దూలపల్లిలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ కెమికల్ గోదాంలో భారీగా మంటలు ఎగిసి పడి.. నిమిషాల్లో దట్టమైన పొగలు వ్యాపించాయి. పొగలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదం సంభవించడంతో దూలపల్లిలో కొంత సమయం భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు

## భూవివాదంలో విషప్రయోగం

**సిద్దిపేట :** సిద్దిపేట జిల్లాలో దారుణం జరిగింది. భూ వివాదంలో ప్రత్యర్థి అడ్డు తొలగించుకోవాలని మద్యంలో విషం కలిపి హత్యాయత్నం చేసారు. జగదేవ్ పూర్ (మం) తిమ్మాపూర్ లో ఘటన జరిగింది. గ్రామానికి చెందిన నర్సింహులు, గోపి మధ్య పొలం బాట విషయంలో గత కొన్నాళ్లుగా గొడవనడుస్తోంది. నర్సింహులుని చంపేస్తే సమస్య ఉండదని భావించి నర్సింహులు వీక్ నెస్ పై గోపి కన్నేసాడు. పొలం వద్ద నర్సింహులు గుడిసెలో మద్యం బాటిల్లో గడ్డిమందు కలిపి పెట్టి వెళ్లిపోయాడు. బాటిల్లో మద్యం చూసి తన మామ, బంధువుకి ఫోన్ చేసి పిలిచి నర్సింహులు మద్యం తాగాడు. మద్యం తాగిన కాసేపటికే తీవ్రమైన వాంతులతో ముగ్గురు ఆసుపత్ఇరలో చేరారు. మద్యంలో విషప్రయోగం జరిగినట్టు డాక్టర్లు వెల్లడించారు. గోపీపై అనుమానంతో బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు. యాదగిరిగుట్టలో తలదాచుకున్న గోపీని అదుపులోకి తీసుకుని విచారించగా నిందితుఉ నేరం ఒప్పుకున్నాడు. ఈ కేసుతో సంబంధం ఉన్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

## కడియంపై మండిపడ్డ ఎమ్మెల్యే పల్లా

**జనగామ :** స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే పై కడియం శ్రీహరి బిఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం నాడు జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అయనపంపిణీ చేసారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల శ్రమ,పార్టీ జండాతో స్టేషన్ ఘనపూర్ లో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరిండు. కడియం శ్రీహరి నీకు సిగ్గు,శరం ఉంటే మా పార్టీ బిక్షతో గెలిచిన నీ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రా. మా నాయకులు,ప్రజలు నీకు గోరి కడతారని అన్నారు. కడియం శ్రీహరి నీకు బిక్ష పెట్టిన కేసీఆర్ పై అవాక్కులు చవాక్కులు పేలుతున్నావు. ఖబాడ్దార్ బిడ్డ స్టేషన్ ఘనపూర్ ప్రజలు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నీకు బుద్ధి చెబుతారు. పొద్దు తిరుగుడు పువ్వు లాగా పార్టీలు మారే నువ్వు కెసిఆర్ ను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## కోరుట్ల, మెట్పల్లిలలో దొంగల హల్ చల్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా కోరుట్ల,మెట్ పల్లి పట్టణాలలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న పలు దుకాణాలలో షట్టర్లు పైకి లేపి దొంగలు నగదును ఎత్తుకెళ్లారు.పట్టణంలోని ప్రధాన చౌరస్తా అయిన పాత బస్టాండ్ వద్ద రెండు షాపులలో దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. దుకాణంలో ఉన్న చిల్లర నగదును దొంగలు ఎత్తుకెళ్లారు.అలాగే కోరుట్ల పట్టణంలో మూడు దుకాణాలలో చోరీకి పాల్పడి 10 వేల నగదు అపహరించుకుపోయారు.గత రెండు మూడు నెలలలో రెండు మూడుసార్లు దొంగతనాలు జరగడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీస్తున్నారు.పట్టణ నడిబొడ్డున జాతీయ రహదారి కానుకొని దొంగతనాలు జరుగుతుండడంతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.పోలీసుల పెట్రోలింగ్ పెంచి,దొంగతనాలు జరగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. దుకాణాల్లో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల ఫుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు.

## కెసిఆర్ తో పాటు హరీష్ రావు కూడా జైలుకి వెళ్లాల్సిందేనని

**జనగామ :** చిల్పూర్ మండలం మల్కాపూర్ లో గ్రామస్తులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా అయన కల్వకుంట్ల కుటుంబం, మాజీ ఎమ్మెల్యే రాజయ్యలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కల్వకుంట్ల కుటుంబం పది సంవత్సరాల పాలనలో... కొత్త రకమైన అవినీతికి తెరలేపింది. సాక్షాత్తు కేసీఆర్ బిడ్డ.. లిక్కర్ కుంభకోణంలో ఎన్ని రోజులు తీహార్ జైల్లో ఉందో అందరికీ తెలిసిందే. రేపో, మాపో ఫార్ములా ఇ రేసులో కేటీఆర్ జైలుకు పోవడం ఖాయమన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ పూర్తికాగానే... కెసిఆర్ తో పాటు హరీష్ రావు కూడా జైలుకి వెళ్లాల్సిందేనని జోస్యం చెప్పారు. కల్వకుంట్ల కుటుంబం వివిధ కేసుల్లో ఇరుక్కుని.. కొందరు జైలు ఊచలు లెక్కపెట్టి వస్తే. మరికొందరు జైలు ఊచలు లెక్క పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కల్వకుంట్ల కుటుంబానికి 2014 కు ముందు ఉన్న ఆస్తులు... ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎంతో ప్రకటించాలి. దళిత బందులో కమిషన్ తీసుకున్నవారు.. నీతులు మాట్లాడడం హాస్యాస్పదం. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారు నీతులు మాట్లాడడం విడ్డూరం. కడియం శ్రీహరి తప్పు చేస్తే ఆధారాలు చూపించండి. ఇకనైనా సాక్ష్యాలు లేకుండా ఆరోపణలు చేయడం మానుకోవాలని అన్నారు.

## ఆరోగ్యంగా ఉంటేనే సమర్థవంతంగా విధులు నిర్వహించ గలుగుతాము

**ఎస్పీ అఖిల్ మహాజన్**



**రాజన్న సిరిసిల్ల :** నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంపై పట్టుసాధించవచ్చు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నిరంతరం విధులు నిర్వహించే పోలీసులు నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చని, నిత్యజీవితంలో యోగ ఒక అలవాటుగా మార్చుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు.శనివారం రోజున ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద యోగా కార్యాక్రమాన్ని నిర్వహించి యోగా నిపుణులచే పోలీస్ అధికారులకు, సిబ్బందికి యోగాలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నా రని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది,అధికారులు ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక,వ్యాయామం,యోగ వంటివి మన దినచర్యలో భాగం చేసుకోవాలని. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే ఎంతో మంచిదని అన్నారు. ఈ కార్యక్రమములో అదనపు ఎస్పీ చంద్రయ్య,డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ లు మధుకర్, రమేష్, సిఐ లు మొగిలి,మధుకర్, శ్రీనివాస్,ఎస్ఐ లు ఆర్.ఎస్ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో ఇండిగో విమానంలో సాంకేతిక లోపం..తృటిలో తప్పిన పెను ప్రమాదం..




**శంషాబాద్,జనవరి 04** ముంబాయి నుంచి విశాఖకు వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్ అయింది.త్రుటిలో పెను ప్రమాదం తప్పింది.వెంటనే విషయాన్ని గమనించిన పైలెట్ ఏటీసీకి సమాచారం అందించాడు.దీంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సాంకేతిక సమస్యను సకాలంలో గుర్తించిన పైలట్.. విమానాన్ని హైదరాబాద్ వైపునకు మళ్లించారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయంలో ల్యాండింగ్ కు ఇవ్వడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు.కేవలం వరుసగా విమాన ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో విమానంలో ఉన్న మొత్తం 144 మంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.విమానం క్షేమంగా దిగడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు.

## పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆస్తి హక్కు రద్దు

**హైదరాబాద్ :** తల్లిదండ్రుల సంరక్షణ పోషణ నైతిక చట్టపరమైన బాధ్యతగా పేర్కొంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల నైతిక బాధ్యత మాత్రమే కాదు, న్యాయప రమైన బాధ్యత కూడా అని సుప్రీంకోర్టు తాజా నిర్ణయం లో పునరుద్ఘాటించింది.తల్లిదండ్రులను కాపాడు కోవడం ఆర్థిక బాధ్యత మాత్రమే కాదు, సామాజిక, నైతిక బాధ్యత అని, దానిని నెరవేర్చడం పిల్లల బాధ్యత అని కోర్టు పేర్కొంది. ఆ బాధ్యతను విస్మరించిన కూతురు, కుమారులకు తల్లిదండ్రుల ఆస్తిని పొందే హక్కు లేదని కోర్టు తేల్చి చెప్పింది. వృద్ధాప్యంలోఅమ్మా నాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు ఇచ్చిన మాట తప్పడంతో ఓ కన్న తల్లి కోర్టును ఆశ్రయించింది. ఈ కేసును విచారించిన జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం.. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసింది. అనంతరం ఆస్తి పై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం అండగా నిలుస్తుందంటూ పేర్కొంది. ఈ చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునళ్లు. కన్నవారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని పేర్కొంది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి వాళ్లకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని న్యాయస్థానం స్పష్టంచేసింది. తద్వారా వృద్ధులైన తల్లి దండ్రులకు ఆర్థికపరమైన భరోసా లభిస్తుందని పేర్కొంది. మిగిలిన ఆస్తిని కూడా ఇచ్చేయాలంటూ తమపై కన్న కొడుకే నిర్దాక్షిణ్యంగా దాడి చేస్తున్నా డంటూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తార్‌పుర్‌కు చెందిన ఓ మహిళ న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు.అతనికి అప్పటికే గిఫ్ట్ డీడ్ గా కొంత ఆస్తిని ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైన పరిస్థితుల్లో ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి ఆస్తిపై తమ హక్కును పునరుద్ధరించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకుంది.

## అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేశాం

**గత ప్రభుత్వాలు ఎప్పుడూ చేయలేదు.**
**కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో పదవులు**
**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి :** నల్గొండ జిల్లా, శాలి గౌరారం వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం ప్రమాణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరైయారు.స ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనను,సంవత్సరం ప్రజాపాలనను పోల్చే చూసుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. మిగులు బడ్జెట్ తో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన 7 లక్షలు అప్పు చేశారు. చిత్తశుద్ధితో పాలన చేసి,సరైన పద్ధతిలో ఖర్చు పెట్టింటే బంగారు తెలంగాణ సాధ్యం అయేది. నిరుద్యోగ సమస్యల ఉండేది కాదు. చేసిన అభివృద్ధి పనులను మనం విస్తృతంగా ప్రచారం చేయాలి. మరో 90 రోజులలో స్థానిక ఎన్నికలు జరుగతాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. మనస్పర్థలు లేకుండా కష్టపడి సమన్వయ గా పనిచేయాలి. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ రోజు నియోజకవర్గం లో తిరిగే పరిస్థితి లేదు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలి



**హైదరాబాద్ :** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు.

## కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదు

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదని జోస్యం చెప్పారు. ఈ ముగ్గురు విషయంలో సిఎం రేవంత్ రెడ్డి ఉదారంగ వ్యవహరిస్తున్నారన్నారన్నారు. శనివారం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తానైతే వీళ్లను ఎప్పుడో జైలులో వేసేవాడినని స్పష్టం చేశారు.

# పెళ్లైన ఆ స్టార్ హీరోను ప్రేమించి కెరీర్ నాశనం చేసుకున్న హీరోయిన్



సినీపరిశ్రమలో కథానాయికలుగా రాణించడానికి ఎంతో మంది అమ్మాయిలు ప్రయత్నిస్తుంటారు. ఎలాంటి బ్యాగ్రౌండ్, ఫ్యామిలీ సపోర్ట్ లేకుండా నటనపై ఆసక్తితో సినీప్రయాణం స్టార్ట్ చేసి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న నటీమణులు చాలా మంది ఉన్నారు. అందం, అభినయంతో వెండితెరపై ఓ వెలుగు వెలిగి సెపరేట్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంటారు. కెరీర్ తొలినాళ్లల్లో చిన్న చిన్న పాత్రలు పోషించి.. ఆ తర్వాత హీరోయిన్లుగా మారారు. వీరితోపాటు ఇతర భాషల నుంచి టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ సంపాదించుకున్న హీరోయిన్స్ ఎక్కువే ఉన్నారు. కానీ ఒక్కసారి హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంటే ఆ తర్వాత చేసే చిన్న పొరపాట్లతో కెరీర్ నాశనం చేసుకుంటారు. అందులో ఈ హీరోయిన్ ఒకరు. వరుస సినిమాలతో కెరీర్ మంచి పీక్స్ లో ఉన్న సమయంలోనే పెళ్లైన హీరోను ప్రేమించింది. ఆ హీరోతో సహజీవనం చేసింది. ఇక ఈ విషయం ఆ హీరో భార్యకు తెలియడం.. ఆమె వార్నింగ్ ఇవ్వడం.. చివరకు ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ జరగడంతో ఆమె కెరీర్ క్లోజ్ అయ్యింది. ఇంతకీ ఆ వయ్యారి ఎవరో తెలుసా.. తనే నిఖిత. కథానాయికగా నటించిన మొదటి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుంది నిఖిత. అప్పట్లో అందం, అభినయంతో కుర్రకారు ఫేవరెట్ కథానాయికగా మారిపోయింది. తెలుగు, తమిళ భాషలలో అనేక చిత్రాల్లో నటించి మెప్పించింది. ఒకప్పుడు ఆమెకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉండేది. అంతేకాదు.. అప్పుడు కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ అనే చెప్పాలి. 2002లో హాయ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత వచ్చిన 2003లో కళ్యాణ రాముడు సినిమాతో హిట్ అందుకుంది. ఇందులో వేణు తొట్టెంపూడి హీరోగా నటించిన సంగతి తెలిసిందే. దీంతో తెలుగులో ఆమెకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. తెలుగులో సంబరం, ఖుషీ ఖుషీగా, ఏవండోయ్ శ్రీవారు, మహారాజశ్రీ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. ఇక నాగార్జున, అనుష్క జంటగా నటించిన డాన్ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించింది. అయితే అప్పట్లో గ్లామర్ బ్యూటీగా ఫేమస్ అయిన నిఖిత.. కన్నడలో పలు చిత్రాల్లో నటించింది. అదే సమయంలో హీరో దర్శన్ ప్రేమలో పడింది. అప్పటికే దర్శన్ కు పెళ్లైంది. అయినా ఇద్దరు క్లోజ్ గా ఉంటూ .. చట్టాపట్టాలేసుకుని తిరిగారు. ఇక వీరిద్దరి రిలేషన్ షిప్ గురించి దర్శన్ భార్యకు తెలియడంతో ఆమె నిఖితకు వార్నింగ్ ఇచ్చింది. అయినప్పటికీ ఇద్దరిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో చివరకు తన భర్తపై పోలీస్ కంప్లైట్ కూడా చేసింది. చివరకు పోలీసులు దర్శన్ ను అరెస్ట్ చేశారు.



# కొత్త లుక్‌లో అల్లు అర్జున్

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్‌కి రెగ్యులర్ బెయిల్ లభించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నేడు నాంపల్లి కోర్టుకు హాజరైన బన్నీ బెయిల్ పత్రాలు సమర్పించారు. న్యాయమూర్తి ముందు హాజరైన బన్నీ రూ.50 వేలు చొప్పున రెండు పూచీకత్తులకు సంబంధించిన పత్రాలను సమర్పించారు. అయితే బెయిల్ పత్రాలు సమర్పించడానికి వచ్చిన అల్లు అర్జున్ కొత్త లుక్‌తో దర్శనమిచ్చాడు. గత నాలుగు ఏండ్లుగా 'పుష్ప 2' సినిమా కోసమని గడ్డంతో పాటు జుట్టు పెంచిన అల్లు అర్జున్ తాజాగా అవి తీసేసి న్యూ లుక్‌తో దర్శనం ఇచ్చాడు. చాలా రోజులకు బన్నీ సాధారణ హెయిర్‌స్టైల్‌తో కనిపించడంతో ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం రూ.1799 కోట్లకు పైగా గ్రాస్ వసుళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం అల్లు అర్జున్ త్రివిక్రమ్‌తో సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో జులాయి, సన్ ఆఫ్ సత్యముర్తి, అలా వైకుంఠపురంలో సినిమాలు వచ్చాయి. దీంతో మరోసారి ఈ కాంబోలో సినిమా వస్తుండటంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి

# ఆసుపత్రిలో చేరిన కియారా అద్వానీ?

బాలీవుడ్ నటి కియారా అద్వానీ అనారోగ్యం కారణంగా ముంబైలోని ఆసుపత్రిలో చేరినట్లు ఉదయం నుంచి వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను ఆమె ప్రతినిధి ఖండించారు. కియారా అద్వానీ ఏ ఆసుపత్రిలో చేరలేదని.. ఆమె ఆరోగ్యంగానే ఉందని బిజీ షెడ్యూల్ కారణంగా విశ్రాంతి తీసుకోవాలని అనుకుందని అంతే తప్ప సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు ఫేక్ అని తెలిపారు. కియారా అద్వానీ నటిస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. రామ్ చరణ్ కథానాయకుడిగా.. నటిస్తున్న ఈ సినిమాకు శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. దాదాపు 3 ఏండ్లకు పైగా షూటింగ్ జరుపుకున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది కియారా. రీసెంట్‌గా ఆరోగ్యం బాలేక గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఈవెంట్‌కి కూడా రాలేదు ఈ అమ్మడు. ముంబై ప్రమోషన్స్‌లో పాల్గొంటున్న ఈ అమ్మడు ప్రస్తుతం విశ్రాంతి తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. దిల్ రాజు నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, నాజర్, ప్రకాష్ రాజ్, సునీల్, జయరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# 'దళపతి 69' సినిమా 'భగవంత్ కేసరి' రీమేక్ కాదు




గతేడాది గోట్ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' సినిమాతో హిట్ అందుకున్న తమిళ అగ్ర నటుడు దళపతి విజయ్ ప్రస్తుతం హెచ్. వినోద్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దళపతి 69 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో పూజ హెగ్దే కథానాయికగా నటిస్తుండగా.. ప్రేమలు బ్యూటీ మమితా బైజు కీలక పాత్రలో నటించబోతుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి గత కొన్ని రోజులుగా ఒక వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. టాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాలకృష్ణ భగవంత్ కేసరి సినిమాను దళపతి 69గా రీమేక్ చేస్తున్నట్లు.. ఇప్పటికే దీనికి సంబంధించిన తమిళం హక్కులను కూడా మేకర్స్ తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ వార్తలపై దర్శకుడు హెచ్.వినోద్ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమా భగవంత్ కేసరి రీమేక్ కాదని.. ఇది ఒక ఒరిజినల్ కథ అని.. విజయ్‌కి ఈ చిత్రం పక్కా మాస్ కమర్షియల్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ అవుతుందని తెలిపాడు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

# నాకు మీ సపోర్ట్ కావాలి..

## అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్న 'డాకు మహారాజ్' నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్విట్ వైరల్‌గా మారింది.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,